# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY


కామారెడ్డి
సంపుటి: 2 సంచిక: 251

శుక్రవారం
జూలై 12, 2024

పేజీలు: 8
వెల:రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI


## వార్షిక ఆదాయ లక్ష్యాలను చేరుకోండి



- రేవంత్ రెడ్డి శాఖలను ఆదేశించారు
- పన్ను ఎగవేతలను నిరోధించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర ఆదాయాన్ని పెంచండి
- ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు కృషి చేయాలి
- డిస్టిలరీల నుంచి మద్యం రవాణాను పర్యవేక్షించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి
- రాబోయే నెలల్లో వాణిజ్య మరియు నివాస నిర్మాణాలు పెరుగుతాయి

హైదరాబాద్:
తెలంగాణలోని అన్ని ఆదాయ శాఖలు తమ ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు కృషి చేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆదేశించారు. వార్షిక లక్ష్యాలు మరియు గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఆదాయాన్ని పెంచడానికి అవసరమైన చర్యలను అమలు చేయడం. అని ఆయన ఉద్ఘాటించారు అన్ని శాఖల్లో పన్ను ఎగవేతలను నిరోధించేందుకు కఠిన చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం. ప్రతి శాఖ తమ వార్షిక లక్ష్యాలకు అనుగుణంగా నెలవారీ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, వాటిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు పురోగతి. రెవెన్యూ వసూళ్లలో పారదర్శకత అవసరమని, అవసరమైతే శాఖలను పునర్ వ్యవస్థీకరించాలని సూచించారు ఆదాయాన్ని పెంచుతాయి సచివాలయంలో ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, స్టాంపులు, రిజిస్ట్రేషన్లు తదితర శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రవాణా శాఖలు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పాల్గొన్నారు. దాదాపు నాలుగు గంటలపాటు జరిగిన సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. దీంతో జూన్ వరకు ఆదాయం సమకూరిందని ముఖ్యమంత్రి గుర్తించారు వార్షిక లక్ష్యంతో పోలిస్తే ఆర్థిక సంవత్సరం ఆశాజనకంగా లేదు. అధికారులు నెలవారీ లక్ష్యాలను నిర్దేశించుకుని లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలని కోరారు వాటిని ప్రతినెలా మొదటి వారంలో ఆదాయ లక్ష్యాలను స్వయంగా సమీక్షిస్తానని రేవంత్ రెడ్డి ప్రకటించారు.

## జర్నలిస్టుపై దాడి చేసిన అధికారిపై చర్యలు తీసుకుంటాం

- తెలంగాణ డీజీపీ హామీ ఇచ్చారు
- టీవీ9 తెలుగు, 10టీవీ సహా ఇతర తెలుగు ఛానెల్‌ల జర్నలిస్టులను కూడా నిరసనలను కవర్ చేయకుండా అడ్డుకున్నారు.
- డీజీపీ జోక్యం చేసుకుని ఇలాంటి అక్రమాలకు స్వస్తి పలకాలని కేటీఆర్ కోరారు.
- అదుపులోకి తీసుకున్న జర్నలిస్టులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని ఇరువురు నేతలు డిమాండ్



## దౌలాపూర్ గ్రామంలో షూటింగ్ పూర్తి చేసుకున్న ఉమా క్రియేషన్ బృందం



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 11:
మెదక్ డిస్టిక్ పాపన్నపేట్ మండలంలో తండ్రి పై రూపొందించిన సాంగ్ ను పూర్తి చేయడం జరిగింది. ఈ సాంగ్ అతి త్వరలో మీ ముందుకు రాబోతుంది. దొర శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ షూటింగ్ జరపడం జరిగింది. ఉమా క్రియేషన్ అయిన ప్రొడ్యూసర్ ఉమా లత, ఈ యొక్క పాత్రలో నటించిన హీరో రేష బోయిన రాజు, కెమెరామెన్ కిరణ్ కుమార్, బృందానికి సహకరించిన జంగం శ్రీనివాస్, ఈ షూటింగ్లో తండ్రి పాత్రగా వహించిన ప్రముఖ సినీ నటుడైన రాజిరెడ్డి, ఈ పాత్రలో పాల్గొన్న సభ్యులు తేజేందర్, నితీష్, వినోద్, రేషబోయిన నాగరాజు, జలగరి బాలరాజ్, జలగరి రమేష్, వెంకట్, ఈ షూటింగ్ కి సహకరించిన దౌలాపూర్ గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు, ఉమా క్రియేషన్ కి షూటింగ్ కి ప్రోత్సహించినారు. ఉమా క్రియేషన్ బృందం వారు సహకరించిన దౌలాపూర్ గ్రామ పెద్దలకు మరియు యూత్ సభ్యులకు ఉమా క్రియేషన్ తరపున కృతజ్ఞతలు తెలియపరచినారు

## నీట్ యూజీ పరీక్ష పేపర్ లీకేజీ కేసు.. విచారణను వాయిదా వేసిన సుప్రీంకోర్టు..!





ట్ యూజీ పరీక్షల (NEET-UG Exam) పేపర్ లీక్ కేసులో విచారణ వాయిదా పడింది. ఈ కేసులో తన ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌పై గురువారం సుప్రీంకోర్టు విచారణ జరిపింది. నీట్ పరీక్షలో పేపర్ లీక్ జరగలేదని, పరీక్షను రద్దుచేయాల్సిన అవసరం లేదని కేంద్రం దాఖలు చేసిన పిటిషన్‌ను ధర్మాసనం ఇవాళ విచారించింది. ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వం, సీబీఐ, ఎన్టీఏ తరఫు వాదనలను సుప్రీంకోర్టు విన్నది.

అదేవిధంగా ఈ కేసుకు సంబంధించి సీబీఐ తన నివేదికను సీల్డ్ కవర్‌లో సుప్రీంకోర్టుకు అందించింది. ప్రశ్నాపత్రం లీకేజీ విస్తృత స్థాయిలో జరగలేదని తన నివేదికలో సీబీఐ పేర్కొంది. ఈ కేసులో అన్ని వైపు వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను ఈ నెల 18కి వాయిదా వేసింది. జూలై 18న తదుపరి విచారణ పూర్తి చేసి, అదేరోజు ఆదేశాలు ఇస్తామని సీజేఐ డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు జేబీ పార్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం పేర్కొన్నది.

నీట్ యూజీ పరీక్షలో ఎలాంటి సామూహిక మాల్‌ప్రాక్టీస్ జరగలేదని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వం బుధవారం సుప్రీంకోర్టు అఫిడవిట్ సమర్పించింది. వచ్చే వారం నుంచి నీట్ యూజీ కౌన్సిలింగ్ కూడా ప్రారంభిస్తామని కోర్టుకు తెలిపింది. మే 4న టెలిగ్రామ్‌లో లీక్ అయినట్టుగా చూపిస్తున్న నీట్ యూజీ పరీక్ష పేపర్ ఫేక్ అని పేర్కొంటూ ఎన్టీఏ అఫిడవిట్ దాఖలు చేసింది. పరీక్షపై దుష్ప్రచారం కోసం టైమ్‌స్టాంప్ మార్చబడిందని పిటిషన్‌లో తెలిపింది.

## శ్రీవారి భక్తులకు అలర్ట్

- ఈనెల 18న అక్టోబర్ నెల దర్శన టికెట్లు విడుదల
- సాక్షాత్కార వైభవోత్సవాలు
- పెరిగిన భక్తుల రద్దీ



## ఈ నెల 24 నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు..!

ఈ నెల 24 నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. కేంద్ర బడ్జెట్ కు అనుగుణంగా పూర్తిస్థాయి బడ్దెట్ ను ప్రవేశపెట్టేందుకు సర్కార్ కసరత్తు చేస్తోంది. ఇప్పటికే అన్ని శాఖల నుంచి నివేదికలు తీసుకున్నట్లు సమాచారం. పార్లమెంట్ ఎన్నికల వేళ నాలుగు నెలల కాలానికి ఓట్ అన్ అకౌంట్ బడ్జెట్ ను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు జరగబోయే సమావేశాల్లో పూర్తిస్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్ సమావేశాల నిర్వహణపై శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,మండలి ఛైర్మన్ గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందుకు ప్రభుత్వ విప్ లతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ కూడా హాజరయ్యారు. ఏర్పాట్లపై సమీక్షించారు.

## విద్యుత్ ఛార్జీలు పెంచనని నేనెప్పుడన్నా..

- చంద్రబాబు వ్యాఖ్యల్ని వైరల్ చేస్తున్న వైసీపీ అనేక ఎన్నికల సభల్లోనూ
- టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు విద్యుత్ ఛార్జీల
- పెంపుపై గత వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు

## కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కి అస్వస్థత

కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అస్వస్థతకు గురయ్యారు. ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) న్యూరో సర్జరీ విభాగంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేరారు. ఆయన వెన్ను నొప్పితో బాధపడుతున్నట్లు సమాచారం. న్యూరో సర్జన్ డాక్టర్ అమోల్ రహేజా పర్యవేక్షణలో ఆయనకు చికిత్స జరుగుతోంది. ప్రస్తుతం ఆస్పత్రి నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

# ఉమ్మారెడ్డి ఏఎస్ఐ ను జిల్లా హెడ్ క్వార్టర్ కు అటాచ్



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి: టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ పై విచారణకు ఆదేశించడం జరిగింది రవి అడ్వకేట్ పై దురుసుగా ప్రవర్తించాడని ఆరోపణలు వచ్చినందున టూ టౌన్ ఏఎస్ఐ ఉమారెడ్డి, సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి జిల్లా ఆఫీస్ హెడ్ క్వార్టర్ కు అటాచ్ చేయడం జరిగింది. మరియు టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ పై ఆరోపణలు వచ్చినందున గజ్వేల్ ఏసిపి కే. పురుషోత్తం రెడ్డి ని విచారణ అధికారిగా నియమించడం జరిగిందని, విచారణ అనంతరం శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అడిషనల్ డిసిపి యస్. మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# మొక్కలు నాటడంతో పాటు పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- ప్రతి మొక్కను పసిపిల్లాడిల కాపాడుకోవాలిలిబి**

**- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిది: వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను పసిపిల్లాడిలా కాపాడుకోవాలని, లక్షల సంఖ్యలో మొక్కలు నాటడంపై పెట్టిన దృష్టిని వాటిని సంరక్షించే చర్యలపై దృష్టి సారించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సూచించారు గురువారం వనపర్తి మండలం సవాయిగూడెం గ్రామ శివారులోనే ఫారెస్ట్ స్థలంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మొక్కలను నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చెట్లను పెంచడం ద్వారా పుష్కలంగా ప్రాణవాయువు లభించడంతోపాటు వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, ప్రతి ఒక్కరు పుట్టినరోజులకు పెళ్లిరోజులకు పండగ రోజులలో ఇండ్ల వద్ద పంట పొలాల్లో వీలున్నప్పుడల్లా మొక్కలు నాటి వాటిని పెంచాలని ఆయన సూచించారు అధికారులు వారం వారం మొక్కల సంరక్షణపై రివ్యూ సమావేశం నిర్వహించి మొక్కల పెంపకానికి కావలసిన తగు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు ప్రకృతిని మనం కాపాడితే అది మనను మన భవిష్యత్తు తరాలను కాపాడుతుందని ఆయన అన్నారు కార్యక్రమంలో వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ సవాయి గూడెం గ్రామ ప్రత్యేకాధికారి నితిష్, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

### వనపర్తి జిల్లాలో రైతు భరోసా అభిప్రాయ సేకరణ పై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతి నిధి : మన ప్రభుత్వం ఏర్పాటుచేసిన రైతు భరోసా అభిప్రాయ సేకరణపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లిఆధ్వర్యంలో క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం ఇట్టి అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో... మల్లు భట్టి విక్రమార్క

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెవెన్యూ, హౌజింగ్ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు .ఐ.టి. కమ్యునికేషన్ పరిశ్రమల శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆరోగ్య శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

బిలిరాష్ట్ర అబ్కారీ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి , జిల్లెల చిన్నారెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక ఉపాధ్యక్షులు , మల్లు రవి నాగర్ కర్నూల్ ఎంపీ , తూడి మెగా రెడ్డి వనపర్తి శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి దేవరకద్ర శాసనసభ్యులు వాకిటి శ్రీహరి మక్తల్ శాననసభ్యులు జిల్లా కలెక్టర్,వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, తదితరులు హాజరు కానున్నారు.

కావున వనపర్తి జిల్లా రైతులు , రైతు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని మీ అభిప్రాయాన్ని తెలియాలని కోరుచున్నాము. వీరితోపాటుగా మన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,ముఖ్య కార్యకర్తలు పెద్దలందరికి స్వాగతం పలకవలసిందిగా కోరుతున్నాము. వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈనెల 12వ తేదీ శుక్రవారం ఉదయం 10:30 నుండ 01: 30 నిమిషాల వరకు సమావేశ జరుగుతుంది.

# ప్రజా నాయకుడు రంగినేని శ్రీనివాస్ రావు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 11): రాష్ట్ర పార్టీ సీనియర్ నాయకులు,మాజీ సింగల్ వెండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాస్ రావు సేవా దృక్పథంతో ప్రజల సమస్యలను తెలుసుకొని సత్వర పరిష్కారానికి చొరవ చూపే కార్యదర్శకుడు మాతృభూమిపై మమకారంతో పేద ప్రజల బాగుకై అంకితభావంతో మారుమూల గిరిజన ప్రాంతమైన నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న కృషివలుడు రంగినేని శ్రీనివాస్ రావు. తాను ఎక్కడున్నా ప్రజల మేలు కోసం పరితపించే నల్లమల ముద్దుబిడ్డ అధికారంలో ఉన్న,లేకున్నా, ప్రజల హృదయాలలో గూడు కట్టుకున్న ప్రజల మనిషి, అందరికీ మార్గదర్శి, రాజకీయాల్లో చతురత కలిగిన వ్యూహ కర్త, కాంగ్రెస్ కుటుంబ పెద్ద అయినా రంగినేని మనసుపెట్టి ప్రజల సమస్యలను మనసుపెట్టి తెలుసుకుంటూ ప్రజలకు ఇప్పుడు ఏ ఆపద వచ్చిన అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగుతూ ప్రజల్లో మనిషిగా పేరు తెచ్చుకున్న రంగినేని నరసింహారావును పలువురు కొనియాడుతూ అభినందిస్తున్నారు.

### రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన నూతి శ్రీకాంత్






తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 11: తెలంగాణ రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన శ్రీ నూతి శ్రీకాంత్ కి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ . ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి , పొన్నం ప్రభాకర్ టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ పాల్గొన్నారు...

### తెలంగాణ రాష్ట్ర సహకార సంఘం చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన మానాల మోహన్ రెడ్డి



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 11: తెలంగాణ రాష్ట్ర సహకార సంఘం చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన శ్రీ మానాల మోహన్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్.

# ఆరోగ్య సేవా కార్యక్రమాలలో ముందుంటా

**- ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి.**





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 11): ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు నిర్వహించే సేవా కార్యక్రమాలలో తాను ముందుంటానని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు.గురువారం బిజినపల్లి మండలం పాలెం గ్రామంలో టి టిజి ఆర్ టి సి ఉద్యోగులకు ఆరోగ్య సేవలు అందించేందుకు ఏర్పాటుచేసిన వైద్యశాలను ఆయన ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులకు దంత వైద్య రంగానికి సంబంధించిన అవసరాలు ఉంటే తాను సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. రాజకీయాలలోకి వచ్చిన తర్వాత వైద్య రంగానికి కొద్దిగా దూరం కావలసి వచ్చిందని ఎప్పుడూ ఎలాంటి సేవలు అవసరం ఉన్న తాను 24 గంటలు అందుబాటులో ఉంటానని తెలిపారు రీజియన్ పరిధిలోని ఐదు డిపోలకు సంబంధించిన ఉద్యోగులు ఈ వైద్యశాలలో సేవలు పొందాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం శ్రీదేవి డీఎం దేవరాజు,డాక్టర్ శైలజ, తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన సమయం, కాన్పుకు కాన్పుకు మధ్య ఎడమ, తల్లి బిడ్డలకు శ్రేయస్కరం.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 11): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో గురువారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా డిప్యూటీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ తారా సింగ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ తార సింగ్ మాట్లాడుతూ చిన్న వయసులో వివాహాలు చేసుకోవద్దని అమ్మాయిలు 21, సంవత్సరాలు, అబ్బాయిలు 25 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహాలు చేసుకోవాలని తెలియజేశారు, అర్హులైన దంపతులు బిడ్డకు బిడ్డకు మధ్య ఎడమ (దూరం) పాటించాలని , దీనివలన తల్లి బిడ్డలు శ్రేయస్కరంగా ఉంటారని, అంతర ,ఛాయా నోటి మాత్రలు, ఐ యు సి డి వంటి తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు అందులో అందుబాటులోకి వచ్చాయని , అర్హులైన దంపతులు బిడ్డకు బిడ్డకు మధ్య అంతరం పాటించడానికి వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ భూపాల్ , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అశోక్ ప్రసాద్, ఓ శ్రీను ,పర్యవేక్షణ సిబ్బంది , ఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి నియోజకవర్గం అభివృద్దే ధ్యేయంగా ఎమ్మెల్యే కృషి



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 11: నియోజకవర్గ అభివృద్ధికి రూ. 1659.28 కోట్ల మంజూరీక ముఖ్యమంత్రి కి ప్రతిపాదనల అందజేసిన వనపర్తి ఎమ్మెల్యే నీటిపారుదల శాఖ కు సంబంధించి రూ. 565.80 కోట్లు విద్యాశాఖకు సంబంధించి రూ. 618.98 కోట్లు వైద్యశాఖ కు సంబంధించి రూ. 325. 60 కోట్లు రోడ్లు భవనాలు, పలు అభివృద్ధి పనులకు సంబంధించి 148 కోట్లు రాష్ట్రస్థాయిలో వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందు ఉంచేందుకు ఎమ్మెల్ తూడి మేఘారెడ్డ ప్రత్యేక దృష్టి సారించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి రూపొందించిన రూ. 1659.28 కోట్ల ప్రతిపాదనలను రాష్ట్ర ముఖ్యమంత ఎనుముల రేవంత్ రెడ్ కి అందజేశారు. నియోజకవర్గ పరిధిలోని నీటిపారుదల శాఖకు సంబంధించి ఏదుల రిజర్వాయర్ నుంచి బుద్ధారం కుడి, ఎడమ, మరియు జాగీర్ధర్ కెనాల్లకు లింకు కెనాల నిర్మాణం కోసం రూ. 150 కోట్లు.మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం లోని ప్యాకేజ్ 29 కు సంబంధించిన డి5 డి8 కెనాల్లా విస్తరణ కోసం. రూ.120 కోట్లు.ఖిల్లా గణపురం మండలం ఎర్రగట్టు రిజర్వాయర్ నిర్మాణం కు రూ. 90కోట్లు పెద్దమందడి మండలంలోని గట్ల ఖానాపూర్ దేవుని చెరువు రిజర్వాయర్ నిర్మాణం కోసం రూ.50 కోట్లు బుద్ధారం రిజర్వాయర్ నిర్మాణం కోసం రూ. 40 కోట్ల తో పాటు తదితర కెనాల్, చెక్ డాం, చెరువుల పునరుద్ధరణ, పాటు కాలువ ఏర్పాట్లు, మినీ లిఫ్టు తదితరాలను నిర్మించేందుకు ఆయన ముఖ్యమంత్రికి ప్రతిపాదనలు అందజేశారు.వనపర్తి నియోజకవర్గం పరిధిలో విద్యాశాఖ పరంగా పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ. 618.98 కోట్లకు సంబంధించిన ప్రతిపాదనలు ఎమ్మెల్యే ముఖ మంత్రి కి అందజేశారు.కళాశాలల భవన నిర్మాణాలు ఉన్నత పాఠశాలల భవన నిర్మాణాలు, ప్రహరీల నిర్మాణాలతో పాటు అనుసంధాన వాణిజ్య సముదాయాల ఏర్పాటుకు సంబంధించి రూ . 160 కోట్లు. నియోజకవర్గ పరిధిలోని పలు పాఠశాలల అవస్థాపన సౌకర్యాల ఏర్పాటు కోసం రూ. 55.27 కోట్లు వనపర్తి జిల్లా గోపాలపేట మండలం బుద్ధారం గ్రామ శివారులో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ ఏర్పాటు కోసం రూ 90కోట్లు రెసిడెన్షియల్ పాఠశాలల భవన సముదాయాల నిర్మాణాల కోసం, మండల కేంద్రాలలో జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్, కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఏర్పాటు కోసం రూ. 232 కోట్లు,కేడిఆర్ పాలిటెక్నిక్ కళాశాల పునరుద్ధరణ, వసతి గృహాల నిర్మాణం, అదనపు తరగతి గదుల నిర్మాణం, అండర్ డ్రైనేజ్ ఏర్పాటు కోసం 25.94 కోట్లు ప్రతిపదలతో పాటు టీచర్ ట్రైనింగ్ సెంటర్, పుస్తకాల నిల్వ గోదాం, సైన్స్ మ్యూజియం, బీసీ ఎస్టీ ఎస్సీ స్టడీ సర్కిల్స్, గోపాల్పేట, ఖిల్లా ఘనపురం, మండల కేంద్రాలలోఐ టి ఐ కాలేజీలో ఏర్పాటు తోపాటు తదితర అభివృద్ధి పనులకు సంబంధించిన నివేదికలను ఆయన ముఖ్యమంత్ర కి అందజేశారు. .నియోజకవర్గంలో వైద్యశాఖ అభివృద్ధి కోసం రూ 325.60 కోట్లు వనపర్తి జిల్లా కేంద్రంలో గల గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ఉన్నతీకరణ కోసం రూ. 252 కోట్లు పెబ్బేరు మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి రూ.11.20 కోట్లు.నియోజకవర్గ పరిధిలోని గ్రామాలలో పల్లె ధావకానల ఏర్పాటు కోసం రూ.10.40 కోట్లు,ఆయుష్ ఆసుపత్రి మరియు కళాశాలల నిర్మాణం కోసం రూ.20 కోట్లు ఎం ఆర్ ఐ స్కానింగ్ సెంటర్ ఏర్పాటు కోసం రూ.12 కోట్లు,మండల స్థాయిలో పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు, కమ్యూనిటీ హెల్త్ హెల్త్ సెంటర్ల ఏర్పాటు, ఆక్సిజన్ యూనిట్ల ఏర్పాటు కోసం సంబంధించిన ప్రతిపాదనలు ఎమ్మెల్యే ముఖ్యమంత్రి అందజేశారు.

నియోజకవర్గ పరిధిలో పశు వైద్యాన్ని సైతం బలోపేతం చేసేందుకు ఎమ్మెల్యే దూర దృష్టి సారించారు.జంతు రోగనిర్ధారణ పరీక్ష కేంద్రం తో పాటు పలు ఉప కేంద్రాల ఏర్పాటు కోసం రూ. 4.22 కోట్ల ప్రతిపాదనను ఎమ్మెల్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డ కి అందజేశారు.నియోజకవర్గ పరిధిలో రోడ్లు భవనాల నిర్మాణాలతో పాటు తదితర అభివృద్ధి పనులకు సంబంధించి రూ.100.90 కోట్ల ప్రతిపాదనలను ఆయన ముఖ్యమంత్రకి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్య మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తాను నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు.

# నల్ల బ్యాడ్జీలు ధరించి విలేకర్ల నిరసన..!

**- ఓయూలో విలేకరులపై దాడికి పాల్పడ్డ పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్..!**



తెలంగాణ కెరటం : జులై 11: కాగజ్ నగర్ : హైదరాబాదు ఉస్మానియా యూనివర్సిటీలో బుధవారం విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన చేస్తుండగా వార్త సేకరణలో భాగంగా అక్కడికి వెళ్లిన" జీ టీవీ"రిపోర్టర్ శ్రీ చరణ్ పై పోలీసులు దాడి చేసి, పోలీస్ స్టేషన్ కు బలవంతంగా చొక్కా పట్టుకొని , దాడి చేసి తీసుకెళ్లడాన్ని నిరసిస్తూ గురువారం కాగజ్ నగర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో విలేకరులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులుముంజం ఆనంద్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి కంబాల రమేష్ పాల్గొన్నారు.ఈ నిరసన కార్యక్రమాలు కాగజ్ నగర్ అధ్యక్షులు తాళ్లపల్లి సురేందర్ రావు, ప్రధాన కార్యదర్శి తిరుమల చారి, విలేకరులు లు దాసరి లక్ష్మణ్, పర్వత రాజశేఖర్, సుధీర్ కుమార్, వొ డ్నాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయురాలికి ఘనంగా వీడ్కోలు

- నూతన ప్రధానోపాధ్యారాలుకు ఘనస్వాగతం



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (జులై11): వికారాబాద్ జిల్లా: దౌల్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో బదిలీ వీడ్కోలు మరియు స్వాగత సన్మాన కార్యక్రమం గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ప్రధానోపాధ్యయురాలు యాస్మిన్ సుల్తానా,గత 6 సంవత్సరాల నుండి మరొక బషీరా టీచర్ రెండు సంవత్సరాల నుండి దౌల్తాబాద్ గ్రామంలో బోధించారు.

స్కూల్ విద్యార్థులు మరియు గ్రామస్తులు ఆమె బదిలి పై వెళుతునందుకు చాలా బాధపడ్డారు. అనంతరం ఆమెకు సన్మానించారు. అదే పాఠశాలకు నూతనంగా ప్రధానోపాధ్యారాలు ఫర్వీన్ బేగం మరియు ఉపాధ్యాయులు సాజిద్ కి స్వాగతం తెలుపుతూ వారిని కూడా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రధానోపాధ్యారాలు యాస్మీన్ సుల్తానా చాలా కాలంగా మా గ్రామంలో విద్యార్థులతో గ్రామస్తులతో అందరితో చాలా చక్కగా ఉంటూ విద్యార్థుల పేరెంట్స్ తో నచ్చజెప్పి పిల్లల్ని స్కూల్ కి తెప్పించే ప్రయత్నం చాలా చేశారు. అదే విధంగా ఇప్పుడు నూతనంగా వచ్చినటువంటి ప్రధానోపాధ్యాయులు ఫర్వీన్ బేగం మరియు ఉపాధ్యాయులు సాజిద్ కూడా అదే విధంగా పిల్లలని చక్కగా చదువుతో పాటు క్రమశిక్షణ మరియు ఆటపాటలతో నడిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బషీరా, సాజిద్,సిఆర్పి పట్నం నారాయణ,స్వీపర్ సయ్యద్ అలీ,సయ్యద్ రఫీ, అబ్దుల్లా,తదితరులు పాల్గొన్నారు

# పశువులకు సకాలంలో వ్యాక్సిన్ వేయడం వల్ల వ్యాదులు అరికట్టవచ్చు: వెటర్నరి డాక్టర్ శ్రీప్రియ



తెలంగాణ కెరటం జులై 11 దర్మపురి నియ్యొజక వర్గ ప్రథినిది : పశువులకు సకాలంలో వ్యాక్సిన్ ఇవ్వడంతో వ్యాదులను అరికట్టవచ్చు అని వెటర్నరి డాక్టర్ శ్రీప్రయ అన్నారు గురువారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం వెల్గటూర్ కోటిలింగాల గ్రామాలలోని 41 ఆవులు లేగలకు ఎడ్లకు ప్రభుత్వం అందించు ఉచిత లంపి స్కిన్ వ్యాక్సిన్ వేయడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా పాడిరైతులతో డాక్టర్ శ్రీప్రయ మాట్లాడుతు పశువులకు సకాలంలో వ్యాక్సిన్ ఇవ్వడం వల్ల వ్యాదులను అరికట్టవచ్చునని పేర్కోన్నారు ఈ కార్యక్రమంలో ఏ నాగరాజు వీ ఏ మండల వెటర్నరి సిబ్బంది పాడిరైతులు తదితరులు పాల్గోన్నారు

# నాటిన మ్మెక్క ప్రతిమ్మెక్క దక్కాలి: ప్రభుత్వ విప్ అడ్లూరి ఎంపి గడ్డం వంశీ





తెలంగాణ కెరటం జులై 11 దర్మపురి నియ్యొజక వర్గ ప్రథినిది: వనమహోత్సవం లో నాటిన ప్రతిమ్మెక్క దక్కి వృక్షం కావాలని చెట్లవల్ల వర్షలు సకాలంలో కురిసి పంటలు బాగా పండుతాయని ప్రభుత్వ విప్ దర్మపురి ఎంఎల్ఏ అడ్లూరి లక్ష్మన్ కుమార్ పెద్దపెల్లి ఎం పి గడ్డం వంశీలు పేర్కోన్నారు గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సి ఎం రేవంత్ రెడ్డి అద్వర్యంలోని తెలంగాణ సర్కార్ ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపట్టిన 75 వా వన మహోత్సవం కార్యక్రమం జగిత్యాల జిల్లా దర్మపురి మండల కేంద్రంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితులుగా ప్రభుత్వ విప్ దర్మపురి ఎంఎల్ఏ అడ్లూరి లక్ష్మన్ కుమార్ పెద్దపెల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీలు పాల్గోని మ్మెక్కలు నాటారు ఈ సందర్భంగా ప్రబుత్వ విప్ అడ్లూరి ఎంపి వంశీలు మాట్లాడుతు వన మహోత్సవం కార్యక్రమం చాలా బాగుందని ఇందులో పాల్గోనడం సంతోషంగా ఉన్నదని పేర్కోంటు మ్మెక్కలు నాటడం తోనె సరిపోదని నాటిన ప్రతి మ్మెక్క దక్కి చెట్లుకావాలని చెట్లవల్ల వర్షలు సకాలంలో కురిసి రైతులకు పంటలు బాగా పండుతాయని పర్యవర్ణం కాలుష్యం లేకుండ చెట్లు మంచి ఆక్సిజన్ ఇచ్చునని మానవాలి మనుగడకు చెట్లు ఆదారం కావున చెట్లను నాటడంతోనె సరికాదని వాటికి సరియైన టైమ్ లో నీరుపోసి ట్రీగార్డుతో రక్షణ కల్పించి పెంచాలని అదికారులతో సహా ప్రతిఒక్కరి బాద్యత అని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెష్ పార్టి నాయకులు సంగనబట్ల దినేష్ దర్మపురి ఆలయ మాజీ చైర్మన్ జక్కు రవీందర్ మాజీ జెడ్పీటీసి బుగ్గారం బాదినేని రాజేందర్ కాంగ్రెష్ నాయకులు కోల రాజు జిల్లా ఎస్ సి సెల్ జిల్లా అద్యక్షులు చిలుముల లక్ష్మన్ దొనూర్ నర్సింగం వెల్గటూర్ మండల కాంగ్రెష్ పార్టి అద్యక్షులు తాటిపర్తి శైలెందర్ రెడ్డి మాజీ సర్పంచ్ మేర్గు మురలి మాజీ ఉపసర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి గంద్ర శ్రీకాంత్ కాంగ్రెష్ పార్టి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు

# హోం శాఖ సహాయ శాఖ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా నోటుబుక్కుల పంపిణీ ఎర్రోళ్ల లక్ష్మణ ద్వారంలో



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా మర్పల్లి ప్రతినిధి 11: మర్పల్లి మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా బుచ్చన్ పల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల లక్ష్మణ్ వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి మండల అధ్యక్షుడు సిహెచ్ మధుకర్ మండల మహిళా అధ్యక్షురాలు అన్నపూర్ణ దమసాపూర్ మాజీ సర్పంచులు యాదవ రెడ్డి శాంత కుమార్ యాదవ్ గోవర్ధన్ రెడ్డి శ్రీశైలం గౌడ్ శ్రీనివాస్ రెడ్డి అదేవిధంగా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# నాగల్ గిద్ద మండల్ లో ఫెస్టిసైడ్ సిడ్స్ షాప్ ప్రారంభం వేడుకలలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 11: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్ గిద్ద మండల గ్రామం లో నాయకులు కుశల్ రావ్ కుమారుడు నావనాథ్ ఫస్టిసైడ్ సిడ్స్ షాప్ ఓపెనింగ్ వేడుకలో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి ముందుగా నూతన నావనాథ్ కి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారితో మండలం గ్రామ నాయకులు శ్రీకాంత్ పి ఎ సి ఎస్ చేర్మెన్. సంజీవ్ పాటిల్.సంతోష్ బీరదర్. రూప్ సింగ్ . సంజీవ్ పటేల్ మాజీ సర్పంచ్.బస్వారాజ్ డేవిడ్.రాజు బాబు. అల్లభక్షి ప్రజాప్రతినిధులు .తదితరులు పాల్గొన్నారు

# బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ సౌజన్యంతో నిరుపేద విద్యార్థులకు 30 సైకిళ్ళు పంపిణీ



దుబ్బాక:జూలై11,(తెలంగాణ కెరటం):ెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ వారి ఆర్థిక సౌజన్యంతో జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ లో నిరుపేద విద్యార్థులకు 30 సైకిల్లను పంపిణి చేసిన ఆర్గనైజేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన చైర్మన్ గన్నే వనిత భూంరెడ్డి మరియు దుబ్బాక ఎంఈఓ జోగు. ప్రభుదాస్.సిద్ధిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని దుంపలపల్లి జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో చుట్టూ పక్కన గ్రామాల నుండి వస్తున్న విద్యార్థిని ,విద్యార్థులకు రవాణా సౌకర్యాలు సరిగా లేక పాఠశాలకు చదువుకోవడానికి వస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతున్నాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుబ్బాక ఎంఈఓ ప్రభుదాస్ బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ వారి దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి నిరుపేదలైన విద్యార్థిని విద్యార్థులకు 30 సైకిళ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గన్నే వనిత భూంరెడ్డి మాట్లాడుతూ, బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ వారి ప్రోత్సహం చాలా సంతోషమన్నారు.

ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలన్నారు.అనంతరం ఎంఈఓ ప్రభుదాస్ మాట్లాడుతూ, నిరుపేద విద్యార్థులకు సైకిల్ లను పంపిణి చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్ వార్డు కౌన్సిలర్ ఇల్లెందుల శ్రీనివాస్ ,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి నిర్మలా జగ్గారెడ్డి





తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 11: తెలంగాణ రాష్ట్ర టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి నిర్మలా జగ్గారెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్...

# భారతీయ జనతా పార్టీ కిసాన్ మోక్ష జిల్లా శ్రీనివాస రెడ్డి కార్యదర్శి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో మెమోరాండం





తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా మర్పల్లి ప్రతినిధి 11: ఈరోజు మర్పల్లి మండలం బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైంది కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చి చేయలేదు అదేవిధంగా రైతు 15 వేల రూపాయలు ఇష్టమని ఇవ్వలేదు కాబట్టి ఎమ్మార్వో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రమేశ్వర్ రెడ్డి జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్ కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ రవీందర్ రెడ్డి మధుకర్ శ్రీశైలం దామస్తపూర్ మాజీ సర్పంచులు యాదవ్ రెడ్డి శాంతి కుమార్ యాదవ్ అదేవిధంగా మహిళా మోర్చా అధ్యక్షురాలు అన్నపూర్ణ గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీ కులగనన కుల ప్రతిపాదన చేస్తాం



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 11: సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ కుల సంఘాలతో తేదీ.11.07.2024. గురువారం మధ్యాహ్నం.1.00. లకు కామారెడ్డి లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరుగు మీటింగ్ నకు ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సాప శివ రాములు నేత మాట్లాడుతూ బీసీ కులాలందరూ ఒక్కటైతే రాజ్యాధికారం మనదే అన్నారు వృత్తులు వేరైనా వారి నెత్తురు ఒకటే గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీ కులగనన కుల ప్రతిపాదన చేస్తాం అని మన తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మరియు కర్ణాటక ముఖ్యమంత్రి సీతారామయ్య కామారెడ్డి బహిరంగ సభలో బీసీ కులగలను జరుపుతామని అన్నారు. అధికారంలోకి వచ్చి నక జీవో నెంబర్ 26 తీసుకొచ్చి 150 కోట్ల రూపాయలు బడ్జెట్లో కేటాయించడం జరిగింది. అందుకు 8 నెలలు గడిచిన మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ కులాల పట్ల చిన్న చూపు చూస్తుందన్నారు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ కులాలన్నీ ఏకమైతే ప్రభుత్వాన్ని మేమే ఏర్పాటు చేసుకునే శక్తి గలదు ప్రభుత్వం ఇకనైనా మా పట్ల దయ చూపి బిసి కులగన చేపట్టి 42 శాతం కేటాయించి స్థానిక సంస్థ ఎన్నికలు జరపాలని కోరారు ఉద్యమం ఇక్కడ నుండే సాధన యాత్ర మొదలు పెట్టనున్నారు అందుకు. తేదీ 14.07.2024. ఆదివారం రోజున ఉదయం10.00.. లకు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ కులాల తో సింహ గర్జన కళాభారతి ఆర్టోరియం కామారెడ్డి లో జరుగును ఇట్టి మీటింగునకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మరియు బిసి కులాల రాష్ట్ర అధ్యక్షులు విచ్చేయనున్నారు. కుల గణన సాధన యాత్ర జిల్లా కామారెడ్డి నుండి పది జిల్లాలు 17 రోజులు ఇట్టియాత్ర మొదలు పెట్టనున్నారు. ఇట్టి మీటింగునకు బీసీ కుల బాంధవులు అందరూ ఎస్సీ కుల బాంధవులు అందరూ ఎస్టీ కుల బాంధవులందరూ మైనార్టీ కుల బాంధవులు అందరూ బీసీ సంక్షేమ సంఘం మండల జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు యువజన సంఘాలు మహిళా సంఘాలు విద్యార్థి సంఘాలు హాజరు కావలసిందిగా ప్రార్థిస్తున్నాము ఇట్టి కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సాప శివరాములు నేత జిల్లా ఉపాధ్యక్షులు మారోజు మోహనా చారి ఆజి అబ్దుల్ అజీజ్ సిహెచ్ రాజయ్య దండగుల లింగమయ్య జిల్లా సహాయ కార్యదర్శి పి ప్రవీణ్ కామారెడ్డి టౌన్ అధ్యక్షులు జె నర్సయ్య,దర్జీ జిల్లా సంఘం అధ్యక్షులు ఎస్ నారాయణ, ఒడ్డెర సంఘం అధ్యక్షులు రాజు, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కె గంగారం, పి నర్సింలు, దూదేకుల నూర్బాశ, అధ్యక్షులు మహమ్మద్ షాదుల్లా, ఉపాధ్యక్షులు అబ్దుల్ అజీజ్, మేదర అవుసుల, పద్మశాలి పూసల, గంగపుత్ర, ముదిరాజ్, గౌడ, రజక, మొదలగు సంఘ నాయకులు పాల్గొన్నారు.

# కుల మతాలకు అతీతంగా జరుపుకునే పండుగ మొహర్రం



దుబ్బాక:జూలై11,(తెలంగాణ కెరటం): కుల మతాలకు అతీతంగా జరుపుకునే పీర్ల పండుగలలో భాగంగా దుబ్బాక మండలం పెద్ద చీకోడు గ్రామంలో మొహరం నెలపొడుపు ప్రారంభంలో భాగంగా హజరత్ హసేన్, హుస్సేన్ యొక్క ప్రాణ త్యాగాలకు గుర్తుగా వారి యొక్క ప్రతిమలను మసీదులో ప్రతిష్టించారు.అందులోనే భాగంగానే 9వ మొహరం రోజున హజరత్ బీపీ ఫాతిమా యొక్క ప్రతిమను ప్రతిష్టిస్తారు.మొహరం ఏడవ రోజు సందర్భంగా సోమవారం ఉదయం పీర్లను ఊరేగిస్తారు, మళ్ళీ పదవ రోజున మొహరం సందర్భంగా బుధవారం ఉదయం ఏడు గంటల ప్రాంత్నాంలో కర్బలా మైదానం గా పిలవబడే ప్రాంగణంలో "హెజిత్ "ని కొట్టి సాయంత్రం గ్రామంలో జాతర నిర్వహించి పిర్లను పెద్ద చెరువులో నిమజ్జనం చేస్తారని నిర్వాహకులు మొల్ల కాశీం, మరియు బి ఫాతిమా కమిటీ సభ్యులు తెలిపారు.


# రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నాగరి గారి ప్రీతంకు శుభాకాంక్షలు తెలిపిన

**- దుబ్బాక మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇస్తారిగల్ల మల్లేశం**



దుబ్బాక:జూలై11,(తెలంగాణ కెరటం): తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నాగరి గారి ప్రీతం కు సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇస్తారిగల్ల మల్లేశం శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎస్సీ చైర్మన్ పదవి బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా ప్రతి ఎస్సీ కార్యకర్త కృషి చేయాలన్నారు.

# కంగ్టి మండలం దెగుల్ వాడి గ్రామ తండా లో భవాని మాత సేవాలాల్ మహారాజ్ మందిరం ప్రారంభం యజ్ఞ పూజ వేడుకలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 11: సంగారెడ్డి జిల్లా: నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల దెగుల్ వాడి తండా గ్రామ%శీ%లో భవాని మాత సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ యజ్ఞపూజలో పాల్గోని మాత ఆశీస్సులు పొందిన పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి. అలాగే పౌరదేవి ఆశ్రమం బావి పీఠాధిపతి ఆశీస్సులు పొంది వారి చేత సన్మానం పొందినరు.తండా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

వారితో మండలం సీనియర్ నాయకులు బసి రెడ్డి. రాహుల్ రెడ్డి. పరుశరామ్ రాథోడ్ మాజీ సర్పంచ్. లక్ష్మణ్ నాయక్. మారుతీ. సంతోష్. డేవిడ్.రాజు బాబు. అల్లభక్షి ప్రజాప్రతినిధులు .తదితరులు పాల్గొన్నారు

# మందమర్రి లో నిరాహార దీక్ష చేస్తున్న ఏ.ఐ.టి.యు.సి నాయకులు.

తెలంగాణ కెరటం.మందమర్రి టౌన్,జూలై 11: సింగరేణి ప్రాంత నూతన బొగ్గు బ్లాక్ లను వేలం వేయకుండా సింగరేణి కంపెనీకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ జులై 08నుండి13వరకు సింగరేణి లో ఉన్న అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల ముందు నిర్వహించబడే నిరాహార దీక్షలను పురస్కరించుకొని మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు ఎస్.సి.డబ్ల్యూ.యు, ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో 4వ రోజు రిలే నిరాహార దీక్ష ని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,డిప్యూటీ జనరల్ సెక్రటరీ వీరబద్రయ్య,కేంద్ర కార్యదర్శి యం.డి అక్బర్ అలీ, మందమర్రి బ్రాంచి ఏఐటీయూసీ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ విచ్చేసి నిరాహార దీక్ష ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ...సింగరేణి సంస్థ ని ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మన సింగరేణి కార్మికులపైన,తెలంగాణ రాష్ట్ర ప్రజలపైన ఉన్నదని గుర్తు చేశారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రైవేట్ పరం చేయాలనీ కుట్ర పన్నుతున్నదని, అదే గనుక జరిగితే మన రాష్ట్ర,దేశ ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు.సింగరేణి లాంటి ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ పరం ఐతే తెలంగాణ రాష్ట్ర ప్రజలు అందరూ రాబోయే రోజుల్లో కూలీ లుగా మారి బ్రతకాల్సి వస్తుందని గుర్తు చేశారు.మన తెలంగాణ రాష్ట్ర కొంగు బంగారం ఐనటువంటి మన తల్లి లాంటి సింగరేణి సంస్థని నమ్ముకుని ప్రత్యక్షంగా కొన్ని వేలమంది సింగరేణి ఉద్యోగులు, పరోక్షంగా కొన్ని లక్షల మంది సామాన్య ప్రజలు బ్రతుకుతున్న విషయం మనందరికీ తెలిసిందే మరి అలాంటి మన సింగరేణి సంస్థకి రావాల్సిన మన తెలంగాణ రాష్ట్ర బొగ్గు గనులను వేలం పాట ద్వారా ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడితే మన రాష్ట్రం ఆర్థికంగా వెనకబడి నిరుద్యోగ సమస్య పెరిగే అవకాశం ఉంది.ఇప్పటికయినా కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరి విడిచి పెట్టి మన తెలంగాణ బొగ్గు బ్లాక్ లని మన సింగరేణి సంస్థకు అప్పచెప్పాలని డిమాండ్ చేయడం



జరిగింది.ఒకవేళ కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరి మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో మరో సకల జనుల సమ్మె కి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునివ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి బ్రాంచి సెక్రటరీ దాగం మల్లేష్,మందమర్రి బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ బీమనాధుని సుదర్శన్,రామకృష్ణాపూర్ బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య,బ్రాంచి జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్,బ్రాంచి అసిస్టెంట్ సెక్రటరీ సోమిశెట్టి రాజేశం,బ్రాంచి సీనియర్ నాయకులు చిప్ప నర్సయ్య, డి.మనోహర్ బ్రాంచి మైనింగ్ స్టాఫ్ ఇంచార్జి గోపతి సత్యనారాయణ,బ్రాంచి కాంట్రాక్టు సంఘం నాయకులు జెట్టి మల్లయ్య అన్ని గనులు డిపార్ట్మెంట్ల ఫిట్ సెక్రటరీ లు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి: జిల్లాలో గంజాయి, ఇతరత్రా నార్కోటిక్ మత్తు పదార్థాలను పూర్తిగా అంతం చేసేలా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి నార్కో- కో ఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాల బారిన పడకుండా వాటిని ఉపయోగించడం, రవాణా, క్రయ విక్రయాలను పూర్తిగా నివారించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించిందని. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో డ్రగ్స్ నివారణకు సంబంధించిన విషయం మీద వ్యాసరచన, క్విజ్ పోటిలను నిర్వహించి ప్రతి ఓక్క విద్యార్థి ఆ పోటిలలో పాల్గొని అందులో విజేతలుగా నిలిచిన మొదటి 3 విద్యార్థులకు నగదు బహుమతి అందజేయ్యాలని. అలాగే ప్రతి తరగతి వారిగా యాంటి డ్రగ్స్ కమిటిలను ఎర్పాటు చెయ్యాలని. ముఖ్యంగా బడికి రాని మరియు బడి మానేసినా పిల్లల వివరాలను సేకరించి డ్రగ్స్ బారిన పడకుండా పిల్లలకు, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇవ్వాలని డిఈఓ కి తెలిపారు. జిల్లాలో ఇదివరకు డ్రగ్స్ రవాణా, క్రయవిక్రయాల జరిగిన ప్రాంతాలను హట్ స్పాట్ గా గుర్తించి తరచు తనిఖీ చెయ్యాలని తెలిపారు. ఎక్కడైన రైతులు గంజాయి చెట్లను వ్యవసాయ క్షేత్రాలలో పెంచకుంకా క్షేత్ర స్థాయిలో ఎఓ, ఎఈఓ లు వారి రైతు వేదికలు, సభలో గంజాయి పెట్టినట్లయుతే కఠిన శిక్షకు గురౌతారని రైతులకు తెలిపాలని డిఎఓ కి తెలిపారు. జిల్లాలో బిహర్, యుపి ఇతర రాష్టాల నుండి రోజు వారి లేబర్ పనులు చెసే వారు డ్రగ్స్ రవాణా, వినియోగం జరగకుండా వారిపై నిఘా పెట్టాలని. లేబర్ డిపార్ట్మెంట్ నుండి లెబర్ విక్రయుంచకుండా మరియు రవాణా చెయ్యకుండా సమావేశాలు నిర్వహించాలని. జిల్లా కేంద్రంలో డ్రగ్స్ రిహబిలిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చెయ్యాలని. దీనికి సంబంధించిన స్థలాన్ని అన్వేషించాలని ఆర్డీఓ కి తెలిపారు. డ్రగ్స్ కి ఆడిక్ట్ అయినా చిన్న, పెద్ద ఎవరైన దీని నుండి బయటికి వచ్చి మాములు మనిషి అయ్యేలా మార్పు తేవడం ఈ సెంటర్ ఉద్దేశం అని తెలిపారు. ఈ డ్రగ్స్ కి అడిక్షన్ అవ్వడం చాలా సులభం కాని దాని నుండి బయటికి రావడం అనేది చాలా కఠినమైనదిగా ప్రతి ఓక్కరు తెలుసుకోవాలని. అలాగే జిల్లాలోని కల్లు కాంపౌండ్, మెడికల్ షాప్ లలో మత్తు పదార్థాం అయినా అల్ప్రాజోలం విక్రయుస్తున్నట్లు తెలిస్తే ఎక్సైజ్, పోలిస్ అధికారులు తరచు వాటిపై రైడ్స్ జరిపి ఎక్కడ ఎలాంటి విక్రయాలు జరగకుండా చూసుకోవాలని. కెజిబివి, రెసిడెన్షియల్ స్కూల్, మోడల్ స్కూల్, బయట



కాని ఎక్కడైనా మత్తు చాక్లెట్, ఇతరత్రా పదార్థాల రూపంలో డ్రగ్స్ రవాణా జరిగితే ఎవ్వరైన వెంటనే టోల్ ఫ్రి నంబర్ లు 14446, 8712671111, 100 నంబర్ కి డయల్ చెసి కంప్లైంట్ చెయ్యాలని. ఈ నంబర్లు 24/7 ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయి సూచించారు. జిల్లాలోని డ్రగ్స్ సెంటర్లపై తరచు రైడ్స్ నిర్వహించాలని డ్రగ్స్ అధికారులకు తెలిపారు. అన్ని శాఖల అధికారులు తరచు డ్రగ్స్ నివారణకు సంబంధించిన సదస్సు లు నిర్వహించాలని కోరారు. ఈ సమావేశం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ మల్లారెడ్డి, సిద్దిపేట గజ్వేల్ హుస్నాబాద్ ఆర్డీవోలు సదానందం బన్సీలాల్ రామ్మూర్తి, ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీనివాసమూర్తి, జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీనివాస్, టిజి-ఎన్ బి ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ వినయ సుస్మి, వ్యవసాయ అధికారి మహేష్, టాస్క్ ఫోర్ సిఐ రమేష్, మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధిక రాబడి పొందే పంటలను ప్రోత్సహించాలి

**- రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంగా ముందుకు సాగాలి.**
**- వ్యవసాయ అధికారులు**
**- క్షేత్రస్థాయిలో నిబద్ధతో పని చేయాలి.**



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 11: మెదక్ జిల్లా కొల్చారం మండలం రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై సమీక్షలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం కొల్చారం మండలం రైతు వేదిక నందు వ్యవసాయ ఉద్యానవనశాఖ అధికారులకు ఆయిల్ ఫామ్ సాగు విధానంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వ్యవసాయ శాఖ ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూవ్యవసాయాన్ని లాభసాటిగా చేస్తూ రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలన్నదే లక్ష్యంగా రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు.ఎక్కువ గిరాకీ ఉన్న సేవలను రైతులకు అందించి,ప్రకృతికి నష్టం వాటిల్లకుండ వ్యవసాయాన్ని జీవనోపాధి నుంచి వ్యాపారాత్మకంగా చేసుకునేందుకు చేయూతనిచ్చి తద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉత్పత్తి ఖర్చు తగ్గించి రైతుల వ్యవసాయ రాబడిని పెంచల రైతులలో చైతన్యం కల్పించాలన్నారు.రైతుల యొక్క పెట్టుబడి ఖర్చులు తగ్గిస్తూ ఆదాయంపెంపొందించే మార్గాలపై దృష్టి సారిస్తూ క్షేత్రస్థాయిలో పనిచేసేటువంటి వ్యవసాయ శాఖ అధికారులు నిబద్ధతతో పనిచేస్తూ రైతుల యొక్క ఆదాయం పెంచుతూ దేశం యొక్క అభివృద్ధిలో వ్యవసాయ పాత్ర పెంపొందించే విధంగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి వ్యవసాయ విస్తీర్ణాధికారి రైతు వేదికలలో నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ తన క్లస్టర్ పరిధిలో గల గ్రామాలను పర్యటిస్తూ పర్యటన వివరాలను ఎప్పటికప్పుడు రైతులకు తెలిపే విధంగా సూచికలను ఏర్పాటు చేయాలని తప్పనిసరిగా ప్రతి రైతు వేదిక క్లస్టర్ పరిధిలో 20 మంది రైతులతో సేంద్రియ సాగు విధానం చేపట్టాలని బ్యాంకులో రుణాలు పొందలేని రైతుల వివరాలను సేకరించి వారికి సంబంధిత బ్యాంకు అధికారులతో మాట్లాడి రుణాలు మంజూరు అయ్యేవిధంగా రైతులకు తోడ్పాటు అందించాలని చెప్పారు.ఉత్తమ వద్ధతులు పాటిస్తున్నటువంటి రైతులను ఎంపిక చేసి మిగతా రైతులకు ఆదర్శప్రాయంగా ఉండే విధంగా వాళ్ళు చేసిన పద్ధతులను మిగతా రైతులు పాటించే విధంగా కృషి చేయాలని అన్నారు.రైతు భరోసా రైతు బీమా పీఎం కిసాన్ పంటల నమోదు వరి కొనుగోలు ఆయిల్ పామ్



సాగు విస్తీర్ణం పెంపు వంటి కార్యక్రమాల్లో వ్యవసాయ విస్తారణ అధికారులు చురుకుగా పాల్గొంటూ రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని వివరించారు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ఎప్పటికప్పుడు మండల వ్యవసాయ అధికారులు సహాయ సంచాలకులు తమ పరిధిలో గల మండలాలు మరియు డివిజన్లలో ఫర్టిలైజర్ దుకాణాలను విస్తృతంగా తనిఖీ నిర్వహిస్తూ ఎట్లాంటి ఎరువుల కొరత లేకుండా చూడాలని రైతులకు సరిపడా ఎరువులను ప్రాథమిక సహకార సంఘాలు అగ్రో రైతుసేవా కేంద్రాలు రైతు ఉత్పత్తిదారుల సంఘాలు మరియు ప్రైవేటు దుకాణాల ద్వారా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాకు సరిపడా ఎరువులు వచ్చే విధంగా ఎప్పటికప్పుడు రాష్ట్రస్థాయి అధికారులకు నివేదికలు పంపిస్తూ క్షేత్రస్థాయిలో ఎలాంటి ఎరువుల కొరత లేకుండా చూడాలని మండల వ్యవసాయ అధికారులకు మరియు సహాయ సంచాలకులకు ఆదేశాలు జారీ చేశారు.


ఈ కార్యక్రమంలోజిల్లా వ్యవసాయ అధికారి గోవిందు జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నరసయ్య ఆయిల్ ఫామ్ సాగుపై రాష్ట్ర ప్రత్యేక అడ్వైజర్ శ్రీరంగనాయకులు, మార్క్ ఫెడ్ జిల్లా అధికారిని పాల్గొన్నారు.


# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

**- కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు: శ్రీమతి శ్రీలత**



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 11: కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కుర్తి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల లో ప్రమోషన్ పై మరియు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు శ్రీదేవి, శరణప్ప, కృష్ణమూర్తి, రాజేశ్వరి,గార్లను పాఠశాల సిబ్బంది,గ్రామ పెద్దలు పాఠశాల కమిటీ చైర్మన్ పాల్గొని పూలమాల శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా పాల్గొన్న కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమతి శ్రీలత మేడం గారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని ఎంతోమంది పిల్లలకు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది,పదవీ రిత్యా ఇతర పాఠశాలలకు ప్రమోషన్ లేదా బదిలి పై వెళ్లడం సర్వసాధారణమని అన్నారు, ఎక్కడికి వెళ్లినా టీచర్లు పిల్లల భవిష్యత్తు వారి విద్యాభివృద్ధికి పునాది బాటలు వేస్తారని ఈ సందర్భంగా టీచర్ల సేవలను కొనియాడుతూ అభినందించారు.ఈ కార్యక్రమంలో కుర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ జెట్టి, సిబ్బంది నాగరాణి,విఠల్ రావు, శ్యామగౌడ్,ఇస్మాయిల్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ సాయవ్వ, గ్రామ పెద్దలు అంజప్ప, మాజీ ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి, అశోక్, ఆ ప్రాంత క్లస్టర్ రిసోర్స్ పర్సన్ గోపాల్ ఠాకూర్,తదితరులు పాల్గొన్నారు.





BHARAT RASHTRA SAMITHI
TELANGANA BHAVAN HYDERABAD-34
INSURANCE SANCTION ORDER & NOMINEE DETAILS
S.No. 175193 DOCUMENT NO. 179/03 M. R. NO. 1780785 DATE: 25-05-2024
NAME : KETHAVATH SAVAI SING
FATHER/HUSBAND NAME : KETHAVATH VITTAL
NOMINEE NAME AS PER BANK : KETHAVATH ANUSHA BAI RELATION : WIFE
CASTE : ST(LAMBADA) CELL NO. : 7396504767

## మెదక్ స్టేడియంవద్ద ఈవీఎం స్ట్రాంగ్ రూమును పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 11: గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ మెదక్ స్టేడియం నందు ఈవీఎం స్ట్రాంగ్ రూములను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్ట్రాంగ్ రూమ్ రిజిస్టర్ను పరిశీలించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేస్తూ సీసీటీవీల పర్యవేక్షణ,సెక్యూరిటీ పగడ్బందీగా నిర్వహించాలని మెదక్ నర్సాపూర్ నియోజకవర్గాలకు సంబంధించి కంట్రోల్ యూనిట్ ,బ్యాలెట్ యూనిట్స్ భద్రపరచడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ శ్రీనివాసరావు, సంబంధిత రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉద్యోగులు బాధ్యతగా విధులు నిర్వహించాలి

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 11.: జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారి విధుల్లో భాగంగా జిల్లా పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్.గురువారం జిల్లా కలెక్టర్ మెదక్ జిల్లా పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా పరిశీలించారు.ముందుగా అధికారులు సిబ్బంది పనితీరును సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు.కార్యాలయ నిర్వహణ సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించారు. అంకితభావంతో విధులు నిర్వహించాలని వివిధ సమస్యలపై కార్యాలయానికి వచ్చే



ప్రజలకు సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన

**- కరాటే మాస్టర్ బూరని శ్రీకాంత్**

దుబ్బాక:జూలై 11,(తెలంగాణ కెరటం): తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ గా శివసేన రెడ్డి నియమితులయ్యారు.గురువారం రోజున సెక్రటరెట్ లో దుబ్బాక మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ,విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. విద్యార్థులకు కరాటే శిక్షణ ఇస్తూ వారిలో క్రీడల పట్ల ఉత్సాహాన్ని నింపుతున్నా కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ ని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ శివసేన రెడ్డి



అభినందించారు. స్పోర్ట్స్ పరంగా కరాటే మాస్టర్ శ్రీకాంత్ కి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ శివసేన రెడ్డి హామీ ఇచ్చారన్నారు.

## తెలంగాణ ఇండస్ట్రియల్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ గా తూర్పు నిర్మలా జగ్గారెడ్డి నియామకం.

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 11: తెలంగాణ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే తూర్పు నిర్మల జగ్గారెడ్డి సతీమణి తూర్పు నిర్మల జగ్గారెడ్డిని ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రభుత్వం నియమించడం జరిగిందని టీపిసిసి సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్ తెలిపారు.

ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగిందని అని తెలిపారు.



# రామాయంపేటలో పలు షాపుల్లో గుర్తించే దొంగలు నగదు, సామాగ్రి ఎత్తుకెల్లి ఎత్తుకెళ్లారు.

**- రామాయంపేట పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.**

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 11: బుధవారం రాత్రి రామాయంపేట పట్టణంలోని మెహర్ ఫంక్షన్ హాల్ కి సమీపంలో గల గ్రనైట్ షాపులో,దాని పక్కనే ఉన్న టీ షాప్ లోకి గుర్తు తెలియని దొంగలు,ఆ షాపు యొక్క ఇనుప రేకులను వంచేసి, లోపలికి ప్రవేశించి ఒక టీవీ, కొంత నగదు దొంగతనం చేసినారని బాధితులు ఫిర్యాదు చేయగా, ఇట్టి విషయంపై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించడం జరిగింది.





# మెదక్ పురపాలక సంఘం అధికారులు పట్టణంలోని హొటల్లు, బేకరీలలో తనిఖీలు.

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై11: పురపాలక సంఘ కార్యాలయం లోని నేనే పెట్టుకోవడం దగ్గర చెప్పు కోసంమెదక్ పట్టణంలోనిరెస్టారెంట్లు,హొటల్స్ లలో తనిఖీలు చేపట్టి పాడైపోయిన ఫ్రిడ్జ్ లలో నిల్వ ఉంచిన కుళ్ళిపోయిన మాంసం కూరగాయలను గుర్తించడం జరిగింది అందులో భాగంగా రాయల్ మండి రెస్టారెంట్ 10,000 రూపాయలు అరేబియన్ మండి రెస్టారెంట్ 5,000 రూపాయలు అల్వహీద్ రెస్టారెంట్ కు మూడు వేల రూపాయలు టి20 ఫాస్ట్ ఫుడ్ సెంటర్ మరియు టీ స్టాల్ 2,000 రూపాయలు బాలాజీ మిఠాయి భండార్ కు వెయ్యి రూపాయల జరిమానా విధించి దాదాపు 70 కిలోల మాంసాన్ని స్వాధీనం చేసుకొని డంపింగ్ యార్డ్ కు తరలించడం జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ హొటల్ మరియు రెస్టారెంట్ నిర్వాహకులను



హెచ్చరించడం జరిగింది ప్రజాఆరోగ్యానికి హాని కలిగిస్తే జరిమానాలతో పాటు షాపులను సీజ్ చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు ఈ తనిఖీలలో శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ జవాన్లు శీను,శేఖర్,శ్యామ్, కిరణ్,కృష్ణ కిషన్,సంజీవ్ మున్సిపల్ సిబ్బంది లక్ష్మణ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





## రెండు లక్షల రూపాయల చెక్కును భారత రాష్ట్ర సమితి పార్టీ ఇన్సూరెన్స్ అందజేత




BHARAT RASHTRA SAMITHI
TELANGANA BHAVAN HYDERABAD-34
INSURANCE SANCTION ORDER & NOMINEE DETAILS
S.No. 175193 DOCUMENT NO. 179/03 M.R.NO. 1780785 DATE: 25-05-2024
NAME : KETHAVATH SAVAI SING
FATHER/HUSBAND NAME : KETHAVATH VITTAL
NOMINEE NAME AS PER BANK : KETHAVATH ANUSHA BAI RELATION : WIFE
CASTE : ST(LAMBADA) CELL NO. : 7396504767

తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 11: కామారెడ్డి జిల్లా పిట్లం మండలం సిద్దాపూర్ తాండకు చెందిన కేతావత్ సవైసింగ్ గత ఆరు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఇతడు భారత రాష్ట్ర సమితి పార్టీలో సభ్యునిగా సభ్యత్వ పొంది ఉన్నారు. ఇతని నామినీ అయిన అనూష భాయి కు పిట్ల మండల బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసరి రమేష్ 2 లక్ష రూపాయల చెక్కును ఆమెకు అందజేశారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరికి ప్రమాదవశాత్తు మరణించినచో ఇన్సూరెన్స్ పథకము ఉన్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్ల మండల మాజీ ఎంపీపీ లక్ష్మారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు విజయ్ కుమార్, రహమతుల్లా, బోండ్ల విట్టల్ తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన

**– దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**



దుబ్బాక:జూలై11,(తెలంగాణ కెరటం): సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం అప్పనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఛత్రి కనకయ్య అప్పుల బాధ తట్టుకోలేక ఇటీవలె ఆత్మహత్య చేసుకుని మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గురువారం రోజున వారి కుటుంబాన్ని పరామర్శించారు, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు వారి కుటుంబానికి అండగా ఉంటుందని చెరుకు శ్రీనివాస్ రెడ్డి భరోసానిచ్చారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

### తెలంగాణ రాష్ట్ర టీజీఐఐ సి కార్పొరేషన్ చెర్మన్ గా నిర్మల జగ్గారెడ్డి పదవి బాధ్యతలు చేపట్టిన సందర్బంగా వారికీ శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు డా.పట్లోల సంజీవ రెడ్డి ఖేడ్



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 11 : ఈరోజు 11-07-24 హైదరాబాద్ లోని టీజీఐఐసి కార్యాలయంలోని టీజీఐఐసి కార్పొరేషన్ చేర్మెన్ పదవి బాధ్యతలు స్వీకరించిన కార్యక్రమంలో నిర్మల జగ్గారెడ్డి కి శాలువా పుష్ప గుచం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డా పట్లోల సంజీవ రెడ్డి వారితో పాటు.దుదిల్ల శ్రీధర్ బాబు భారీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు. జెట్టి కుసుమ కుమార్.జయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మంచి మనసు లేని ప్రతి ఒక్కరు అంగవైకల్యులే

**– వనపర్తి ఎమ్మెల్యేతూడి మేఘారెడ్డి**




తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: మనిషికి అంగవైకల్యం అనేది శాపం కాదని, మంచి మనసు లేని ప్రతి ఒక్క వ్యక్తి అంగవైకల్యుడేనని, అంగవైకల్యం ఉందని ఎప్పుడు కూడా అదేర్య పడవద్దని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు గురువారం వనపర్తి పట్టణంలోని వికలాంగుల పునరావాస కేంద్రాల్లో నూతనంగా ఏర్పాటు చేసుకున్న పేపర్ ప్లేట్ల తయారీ యంత్రాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వికలాంగుల అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు కార్యక్రమంలో వికలాంగుల సమాఖ్య అధ్యక్షురాలు కృష్ణవేణి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, డి ఆర్ డి ఓ అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## 610 మంది కమాండోలతో స్పెషల్ సెక్యూరిటీ

అంబానీ ఇంటి పెళ్లిలో పక్షి కూడా వాలకుండా భద్రతా ఏర్పాట్లు చేశారు. సెక్యూరిటీతో అంబానీ కుటుంబ సభ్యులందరూ పెళ్లికి హాజరుకానున్నారు. ఈవెంట్ సమయంలో ఇంటిగ్రేటెడ్ సెక్యూరిటీ ఆపరేషన్ సిస్టమ్ (**ISOS**) సెటప్ చేశారు. ఈవెంట్ భద్రతా ఆపరేషన్ ఈ (**ISOS**) కేంద్రం నుండి పర్యవేక్షించబడుతుంది. 60 మంది భద్రతా బృందంలో 10 మంది **NSG** కమాండోలు, పోలీసు అధికారులు ఉంటారు. 200 మంది అంతర్జాతీయ భద్రతా సిబ్బంది, 300 మంది సెక్యూరిటీ,100 మందికి పైగా ట్రాఫిక్ పోలీసులు ఉంటారు.

# రహదారి సమస్య విషయంలో ప్రజల సౌకర్యార్థం అధికారులు సమన్వయంతో వ్యవహరించాలి.

**– ఐసిడిఎస్ ఉద్యోగులు సమయపాలన పాటించాలి.**
**– బాలల సదనం విద్యార్థులకు నాణ్యమైన మెనూ అందించాలి.**
**– మెదక్ పట్టణంలో విస్తృతంగా పర్యటించిన అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు.**
**– మెదక్ పట్టణంలో 8వ ,9వ వార్డు పోస్టల్ డిపార్ట్మెంట్ వెనుక భాగంలో రహదారి సమస్యను పరిష్కరించిన అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు.**





తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 11: గురువారం మెదక్ పట్టణంలో అదనపుకలెక్టర్ వెంకటేశ్వర్లు విస్తృతంగా పర్యటించారు. ముందుగా 8, 9 వార్డు వద్ద పోస్టల్ డిపార్ట్మెంట్,క్వార్టర్స్ ప్రజల రహదారి సమస్యను సంబంధిత మున్సిపల్ కమిషనర్ పోస్టర్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులకు పలు సూచన చేస్తూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా రహదారి అనేది తప్పనిసరిగా ఉండాలని పోస్టల్ డిపార్ట్మెంట్ క్వార్టర్స్ సమాంతరంగా గోడ నిర్మించి ప్రజలకు రహదారి కల్పించాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించిన వెంటనే పని ప్రారంభించడం జరిగింది.అనంతరం మెదక్ ఐసిడిఎస్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించి సిబ్బంది విధులకు హాజరు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.సిబ్బంది విధులలోఅలసత్వం వహిస్తే సహించేది లేదని క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. బాలల సదనాన్ని సందర్శించి విద్యార్థులకు అందుతున్న మెనూ పరిశీలించారు పిల్లలతో మాట్లాడుతూ పిల్లల విద్యా సామర్థ్యాలను తెలుసుకున్నారు. నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలని మెనూ విషయంలో రాజీ పడకూడదని ప్రభుత్వ ఆదేశాలు తూచా తప్పకుండా పాటించాలని సంబంధిత ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తోపాటు మెదక్ మున్సిపల్ కమిషనర్ జానకిరామ్, మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్,పోస్టల్ డిపార్ట్మెంట్ సూపరిండెంట్ శ్రీహరి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల గోడు తీరేది ఎప్పుడు ఎస్ఎఫ్ఐ నేతల మండిపాటు

**– విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కలెక్టరేట్ ముట్టడి**
**– కోరి తెచ్చుకున్న తెలంగాణలో స్కాలర్షిప్లకు మొండి చేయి**
**– స్కాలర్షిప్ లపై చలో కలెక్టరేట్ నిర్వహించిన ఎస్ఎఫ్ఐ నేతలు.**




తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: వనపర్తి:-భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్,ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేసి, విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ వనపర్తి జిల్లా చలో కలెక్టరేట్ కు భారీగా విద్యార్థులు ర్యాలీగా వెళ్లి ముట్టడి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా అధ్యక్ష,కార్యదర్శి రాఘవ,ఎం.ఆది మాట్లాడుతూ... కోటి ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్య అంధకారంలో ఉందని మొదట పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం పేద విద్యార్థుల చదువులపై చిన్న చూపు చూసింది. పేద విద్యార్థులు అందులోనూ ఎస్సీ,ఎస్టీ, బీసీ సామాజికంగా వెనకబడిన తరగతుల విద్యార్థులు ఉన్నత చదువులు ఉపకార వేతనాలు, ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడి చదువుతున్నారు. గత ఆరేళ్ళ నుండి విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజులను ప్రభుత్వం చెల్లించకపోవడంతో విద్యార్థులు చదువులను మధ్యలోనే మానేయాల్సిన దుస్థితి ఏర్పడింది. తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరానికి 14 లక్షల మంది విద్యార్థులు స్కాలర్షిప్స్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు.వీరికి సంవత్సరానికి మూడు వేల కోట్లు అవసరం అవుతాయి. కానీ గత ఆరు సంవత్సరాల నుంచి మొత్తం 8,214 కోట్ల రూపాయల ఫీజు బకాయిలు ఉన్నాయని ప్రభుత్వం విద్యార్థులు ఆందోళన చేసినప్పుడు టోకెన్లు జారీ చేయడం తప్ప ట్రెజరీల నుండి ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వం,పాలకులు మారిన విద్యార్థుల జీవితాలు మారడం లేదని విమర్శించారు. తక్షనమే పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేసి కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలని,లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయులు లేక రోడ్లపైకి విద్యార్థులు వచ్చి ఆందోళన చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, పెద్దమందడి బీసీ బాలుర హాస్టల్ శిథిలావస్థకు చేరుకుంది. తక్షణమే హాస్టల్ ఏర్పాటు చేయాలని, వనపర్తి జిల్లా కేంద్రంలోని బీసీ హాస్టల్ కు స్థలం, బడ్జెట్ ఉన్న పనులు ప్రారంభించకపోవడం ఏంటని ప్రశ్నించారు. నూతనంగా ఏర్పడ్డ చిన్నంబావి,అమరచింత, మదనపురం,రేవల్లి మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి, ప్రభుత్వ విద్యా రంగ సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ఐఏఎస్ కి ఇవ్వడం జరిగింది.ఈ చలో కలెక్టరేట్ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్, అనిల్,జిల్లా కమిటీ సభ్యులు సాయి, రమేష్, నీలోత్పల్, వెంకటేష్ ,పూజ ,శ్వేత, రాజ వర్ధన్, లక్ష్మణ్, రాజేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓయూలో జర్నలిస్టులపై పోలీసుల దాడి అమానుషం

**– టీయుడబ్ల్యూజే హెచ్ -143 రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందునాయక్**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూలై 11): ఉస్మానియా యూనివర్శిటీలో నిరుద్యోగుల ఆందోళన కార్యక్రమాన్ని కవరేజ్ చేస్తున్న జీ తెలుగు న్యూస్ ప్రతినిధిపై భౌతిక దాడికి దిగిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే హెచ్ -143 రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందు నాయక్ గురువారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో విధి నిర్వహణలో భాగంగా కవరేజ్ చేస్తున్న జీ తెలుగు న్యూస్ ఛానల్ ప్రతినిధి పై అకా రణంగా, అమానుశంగా భౌతిక దాడులకు పాల్పడుతూ చొక్కా గల్లా పట్టుకొని లాక్కెళ్లడం అప్రజాస్వామికమని వ్యాఖ్యానించారు. ఫ్రెండ్లీ పోలిసింగ్ అంటూనే ప్రజల పక్షాన నిలబడి ప్రజలకు, పాలకులకు వారధిగా నిలిచే జర్నలస్టులపై పోలిసులు అకారణంగా దాడి చేయడం సరైంది కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో నిరుద్యోగులు చేస్తున్న ఆందోళనను కవర్ చేసేందుకు వెళ్లిన జీటీవీ ప్రతినిధి శ్రీచరణ్ పై పోలీసులు అమానుషంగా ప్రవర్తించడం సిగ్గుచేటన్నారు. చొక్కా పట్టుకుని లాక్కెళ్లడమే కాకుండా, కెమెరాలను తీయొద్దంటూ బెదిరించడం దారుణ మన్నారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ జర్నలిస్టుల పట్ల దాడులకు పాల్పడడం రాష్ట్రంలో ఎక్కడో అక్కడ అడపాదడపా జరుగుతూనే ఉన్నాయని విచారం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటనను తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన పోలీసుల పట్ల చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మొక్కలు పెంచాలి వాటిని రక్షించాలి



తెలంగాణ కెరీటం మెదక్ జిల్లా ప్రతినిధి :- ఈ రోజు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నివాసంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ జన్మదిన వెడుకలు ఘనంగా నిర్వహించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, నర్సాపూర్ యోజకవర్గ ఇన్చార్జ్ రాజిరెడ్డి, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వనమహోత్సవంలో ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని అంజనేయులు గౌడ్ గారు పిలుపునిచ్చారు...మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ప్రతి ఒక్కరు విధిగా నాటి మొక్కను సంరక్షించేందుకు కృషి చేయాలి అన్నారు. మొక్కలు నాటడం వల్లే వర్షాలు విరివిగా కురుస్తాయని దీనివల్ల చెరువులు కుంటలు నిండి భూగర్భ జలాలు కూడా పెరిగి రైతులు పంటలు పండించుకోవడానికి నీటి కొరత లేకుండా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి రాష్ట్ర నాయకులు కర్ణకార్ రెడ్డి, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, వెల్దుర్తి మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి, శివ్వంపేట్ మండలం అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, కౌడిపల్లి మండలం అధ్యక్షులు శ్రీనివాస రావు, శ్రీనివాస్ రెడ్డి, నర్సాపూర్ మండలం ఒబిసిసెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, నర్సాపూర్ మండలం మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్, గోమరం వెంకట్ రెడ్డి, యుత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం కార్యక్రమం నిర్వహణ.

**– లయన్స్ క్లబ్ స్నేహబంధం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం.**
**– లయన్స్ క్లబ్ జిల్లా ద్వితీయ గవర్నర్ విజయలక్ష్మి.**




తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 11: మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు జూనియర్ కళాశాలలో బుధవారం ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు. లయన్స్ క్లబ్ స్నేహబంధం ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అధిక జనాభా పెరుగుదల వల్ల కలిగే సమస్యల గురించి వారికి వివరించారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు లయన్స్ క్లబ్ సభ్యులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ద్వితీయ గవర్నర్ లయన్ విజయలక్ష్మి, క్యాబినెట్ సెక్రటరీ శ్రీధర్, కోఆర్డినేటర్ నరసింహారాజు, రామాయంపేట అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసరావు, కోశాధికారి గంగారం,రవీందర్ గౌడ్,జగన్నాథ రావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తో సమావేశమైన హవేలీ గణపురం మండలం నుండి ముఖ్య కార్యకర్తలు ఆయనను కలిశారు.

**– కొత్తచెరువు తాండ రోడ్డు సమస్యలు, కాంగ్రెస్ ప్రభుత్వ పాలన గురించి చెప్పడం జరిగిందన్నారు.**

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 11: మెదక్ జిల్లా హవేలీ గణపురం మండలం నుండి టిఆర్ఎస్ కార్యకర్తలు, ముఖ్య కార్యకర్తలు, ముఖ్య నాయకులు తెలంగాణ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును కలిసి వారి గోడును వినిపించినట్లు తెలిపారు. కొచ్చేరు తాండ రోడ్డు సమస్యలు చెప్పడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన గురించి హరీష్ రావు తో చర్చించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గణపురం మండలం నుండి కొచ్చేరువు తాండ నుండి రంజిత్ నాయక్, పోల్ సింగ్ నాయక్, మోహన్ నాయక్, రంజా నాయక్, మోహన్ నాయక్, రమేష్ నాయక్, బాబు నాయక్, రెడ్యా నాయక్, లడ్డు నాయక్, మదన్ నాయక్, గోపాల్ నాయక్ తదితరులు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు వద్దకు వెళ్ళినట్లు తెలిపారు.

## దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**– జూనియర్ సివిల్ కోర్టు ముందు బార్ అసోసియేషన్ నిరసన**




దుబ్బాక:జూలై11,(తెలంగాణ కెరటం): సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో దుబ్బాక బార్ అసోసియేషన్ న్యాయవాదులు తమ విధులను భాహిష్కరించి నిరసన చేపట్టారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో రవికుమార్ అనే న్యాయవాదిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అట్టి దాడికి పాల్పడిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దుబ్బాక న్యాయవాదులు డిమాండ్ చేశారు. దుబ్బాక ఆవరణలో న్యాయవాదులు తమ విధులను భాహిష్కరించి సిద్దిపేట జిల్లా కేంద్రంలో రవికుమారు అనే న్యాయవాదిపై దాడికి తీవ్రంగా ఖండిస్తూ నిరసన తెలియజేశామని దుబ్బాక న్యాయవాది బాబురావు అన్నారు. సమాజంలో న్యాయవాదులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.దాడి ఘటనకు పాల్పడిన వారి పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నాగర్‌కర్నూల్ జిల్లాలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఫోన్‌టిక్స్‌పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 11 ): జాలీ ఫోనిక్స్ అనేది ఇంగ్లీష్ బోధించడానికి ఒక డైనమిక్ విధానం, పిల్లలకు స్పెల్లింగ్ నియమాలు మరియు ప్రత్యామ్నాయ స్పెల్లింగ్‌లను పలికేటప్పుడు ఖచ్చితంగా మరియు స్వతంత్రంగా పదాలను డీకోడ్ చేయడంలో సహాయపడే ప్రాథమిక నైపుణ్యాలపై దృష్టి సారిస్తుంది. నాగకర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 580 మందికి పైగా ప్రాథమిక ఉపాధ్యాయులు అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని, మెథడాలజీలపై పట్టు సాధించడం ద్వారా తమ ఉత్సాహాన్ని ప్రదర్శించారు. జాలీ లెర్నింగ్ లిమిటెడ్ ద్వారా గుర్తింపు పొందిన డాక్టర్ హిరన్ బగాడియా, అంజలి షేత్, జయేష్తా దేధియా, గౌరీ సమంత్, నాగాంజలి పరాసి వృత్తిపరమైన జాలీ ఫోనిక్స్ ట్రైనర్‌లుగా పనిచేశారు మరియు నాగకర్నూల్ లో జూలై 8 నుండి11, 2024 వరకు డివిజన్ల వారిగా (నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట్ మరియు కల్వకుర్తి జిల్లా) శిక్షణా సమావేశాలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ (.బాదావత్ సంతోష్), జిల్లా విద్యాధికారి గోవిందరాజులు, ఏ ఎం ఓ షరీఫ్ దిన్ మరియు ఎంఈఓ ఎంఎన్ఓ మరియు సి అర్ పి ట్రైనింగ్ సజావుగా నిర్వహించడానికి తోడ్పాటు అందించారు. యూకే జాలీ లెర్నింగ్ లిమిటెడ్ సీఈవో అయిన క్రిస్టోఫర్ జాలీ మెటీరియల్‌లను స్పాన్సర్ చేసారు మరియు శిక్షకులకు గౌరవ వేతనం అందించారు. జాలి ఫ్యూచర్స్ ఇన్ ఇండియా ప్రాజెక్టు మేనేజర్ ఈ కార్యక్రమం నిర్వహించడానికి ప్రధాన పాత్ర పోషించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ జెండా ఎగరేస్తాం.

- ప్రజాపాలన పేరుతో ప్రజల ఆశలపై నీళ్లు చల్లిన కాంగ్రెస్ ప్రభుత్వం.
- దేశవ్యాప్తంగా బిజెపి ప్రభావం తగ్గింది
- జిల్లా సిపిఐ కార్యదర్శి మర్రి వెంకటస్వామి.




తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జులై 11: త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ జెండా ఎగరవేసి చిగురుమామిడి మండలంలో పార్టీకి పునర్ వైభవాన్ని తీసుకువస్తామని జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ధీమా వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలోని ముసుకు రాజిరెడ్డి స్మారక భవన్ లో మండల కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానాలను గెలుచుకోవడానికి శక్తివంచన లేకుండా నాయకులు పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్ని మోసం చేసిందే తప్ప ఇంతవరకు ఏం వేలు జరిగిందని ప్రశ్నించారు. రేషన్ కార్డులు, మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు 2500, ఇందిరమ్మ ఇండ్లు ఎప్పుడు వస్తాయని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా బిజెపి ప్రభావం తగ్గిపోతుందన్నారు. దానికి నిదర్శనమే సొంతంగా ఎన్డీఏ దేశంలో అధికారంలోకి రాకపోవడమే అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికై ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల నిర్మాణ బాధ్యులు అందె స్వామి, కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, సహాయ కార్యదర్శి అందె చిన్న స్వామి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బూడిద సదాశివ, ముద్రకోల రాజయ్య, మాజీ మండల కార్యదర్శి తేరాల సత్యనారాయణ, మహిళా సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షురాలు రాకం ఆంజవ్వ, గ్రామ శాఖ కార్యదర్శులు ఎం. డి. ఉస్మాన్ పాషా, గందె కొమురయ్య, కాత మల్లయ్య, అనువాజు జనార్ధన్, అందె సంపత్, నాయకులు బసంతం, అంజయ్య, రవి, తిరుపతి, సంపత్, వెంకట్ వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇందూర్ కళాశాల హెచ్ఓడీకి గౌరవ డాక్టర్ రెడ్డి






తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి: ఆధ్యాత్మిక శాస్త్ర విభాగంలో డాక్టర్ రేట్ అందుకున్న డాక్టర్ సిద్దిపేట జిల్లా వాసి సిద్దిపేట జిల్లాలోని ఇందూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్ ఇన్ ఇంగ్లీష్ మరియు హెచ్ ఓ డి ఆఫ్ ఇమానిటీసిస్ అండ్ సైన్స్ అధ్యాపకునిగా పనిచేస్తున్న పాండురంగంది సిద్దిపేట జిల్లాలోని పుల్లూరు గ్రామ వాసి వీరి తల్లిదండ్రులు నరసయ్య అమృత గార్ల మొదటి సంతానం డాక్టరేట్ పొందారు ఎర్రి జోన్ గ్లోబల్ యూనివర్సిటీ, న్యూఢిల్లీ గారి ఆధ్వర్యంలో డాక్టర్ రేట్ ప్రధానం చేశారు . ఆధ్యాత్మిక శాస్త్ర విభాగంలో ఎనలేని కృషి చేసినందున ఈ డాక్టరేట్ ఇవ్వడం జరిగిందని. పాండురంగం తెలిపారు పాండురంగం పిరమిడ్ స్పిరుచువల్ సొసైటీ మూమెంట్ పత్రీజీ సుభాష్ గారి శిష్యులు మరియు పిరమిడ్ మాస్టర్. ఈ మేరకు పాండురంగం ని కళాశాల ప్రిన్సిపల్ డా. వి పి రాజు వివిధ విభాగాల హెచ్ ఓ డి లు ఫ్యాకల్టీ మరియు పిఆర్ఓ రఘు అభినందించారు డాక్టరేట్ పొందడం పట్ల సహచరులు ఉద్యోగులు కుటుంబ సభ్యులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు

# మొహరం పండుగను, సామరస్యంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి: సిఐ శివ శంకర్.



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: మొహరం ఉత్సవాలను ప్రజలంతా కలిసిమెలిసి భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని నారాయణపేట సీఐ శివశంకర్ తెలిపారు. గురువారం సాయంత్రం నారాయణపేట పోలీస్ స్టేషన్లో ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పీర్ల ఉత్సవ కమిటీ పెద్దలతో శాంతి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ శివ శంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... మొహరం పండుగ సందర్భంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రజలంతా కుల మతాల కతీతంగా ప్రశాంత వాతావరణంలో పండగను జరుపుకోవాలని ప్రతి ఒక్కరూ పరమత సహనం పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు. పీర్ల ఊరేగింపు సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు జాగ్రత్తలు పాటించాలని, పీర్ల దగ్గరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఉత్సవ కమిటీ వాళ్లకు సూచించారు. పీర్ల చావడీల వద్ద, పీర్ల ఊరేగింపు సమయంలో నిర్వాహకులతో పాటు వాలంటీర్లను నియమించాలని సూచించారు. ఎవరైనా అవాంఛనీయ సంఘటనలు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ డైవర్షన్ తో పాటు, పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. సోషల్ మీడియాలో ఒక వర్గాన్ని కించపరుస్తూ వారికి వ్యతిరేకంగా పోస్టులు చేయరాదని అలాంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీర్ల ఉత్సవ కమిటీ పెద్దలు మహబూబ్ ఆలీ, జాసిన్ టైలర్, హుస్సేన్ లాటి, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో నూతన సాంకేతిక పద్ధతులను అవలంబించి అధిక దిగుబడులు పొందాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ గురువారం వ్యవసాయ శాఖ కు సంబంధించిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా చిన్నజట్రం గ్రామంలో శివరాజ్ అనే రైతు యొక్క క్షేత్రాన్ని సందర్శించి ఆయన సాగు చేస్తున్న వివిధ పంటల వివరాలు అడిగి తెలుసుకున్నారు, అందులో భాగంగా ప్రభుత్వం సబ్సిడీపై అందించిన జీలుగ (పచ్చిరొట్ట) పంటను పరిశీలించారు. అదేవిధంగా దాని వల్ల కలిగే ప్రయోజనాలను రైతులని అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత అదే గ్రామ శివారులో అదే గ్రామంలో శివారులో పత్తి, కంది, మరియు పెసర అంతర పంటలను పరిశీలించి వాటి యొక్క వివరాలని జిల్లా వ్యవసాయధికారిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రత్తి, వరి కొనుగోలు కేంద్రాల పనితీరులు కూడా రైతుల వద్ద నుండి అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత కలెక్టర్ ధన్వాడ మండలంలోని రామలింగేశ్వర ఎరువుల దుకాణంలో ఆకస్మికంగా తనకి నిర్వహించారు. ఈపాస్ మిషన్ ద్వారా ఎరువులు అమ్ముతున్నారా లేదా అన్న విషయాన్ని షాప్ యజమానితో అదేవిధంగా రైతులతో అడిగి తెలుసుకున్నారు. ఎరువుల దుకాణం లో రిజిస్టర్ లు, స్టాక్ వివరాలు పరిశీలించారు. అదేవిధంగా గోదాం లో ఉన్న సరుకు వివరాలు కూడా కలెక్టర్ పర్యటించి స్టాక్ వివరాలు స్వయంగా పరిశీలించారు. ఇట్టి కార్యక్రమంలో నారాయణపేట జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ , మండల వ్యవసాయ అధికారులు శరత్ చంద్ర, శివకుమార్ లు, వ్యవసాయ విస్తరణ అధికారులు సుధాకర్, సైమల్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు.



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జులై 11: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు చిగురుమామిడి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణ కార్యకర్త స్థాయి నుండి కేంద్ర మంత్రిగా ఎదిగిన బండి సంజయ్ పట్టుదల కార్యదీక్ష, సిద్ధాంతనిబద్ధత ప్రతి బిజెపి కార్యకర్తకు ఆదర్శమన్నారు. భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్ల జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు పైడిపల్లి శ్రీనివాస్, గుజ్జుల రామకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీల అండదండాలతో చెలరేగుతున్న పోలీస్ మెడల్వంచాలని న్యాయవాదులతో రిపోర్టర్ సపోర్ట్ నేనుంటా



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 11: ఈ రోజు పరిగి కోర్ట్ ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షుల శ్రీనివాస్ యాదవ్, మరియు జర్నల్ సెక్రెటరీ భక్త కుమార్ సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు అందరూ కలిసి కోర్టు ఆవరణలో విధులను బహిష్కరించడం జరిగింది. ఎందుకనగా సిద్దిపేట కోర్టుకు చెందిన న్యాయవాది %వీ% రవికుమార్ సిద్దిపేట్ పోలీస్ స్టేషన్లో షూరిటీలు పార్సిన్స్ చేయబోతే అక్కడ ఉన్న ఏఎస్ఐ 5 గంటల పాటు స్టేషన్లో కూర్చోబెట్టడం జరిగింది, న్యాయవాది ఇంతసేపు ఎందుకు కూర్చోబెట్టారు అని ప్రశ్నించగా న్యాయవాదిపై చేయి చేసుకొని , మొబైల్ ఫోన్ పగలగొట్టడం జరిగింది. ఈ ఘటనపై న్యాయవాదులు తీవ్రంగా ఖండించడం జరిగింది. అలాగే ఏఎస్ఐ పైన చర్యలు తీసుకోవాలని, అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు

# కాంగ్రెస్ బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ జన్మదిన వేడుకలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,11 : కాంగ్రెస్ బిసి సెల్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ జన్మదిన వేడుకలు గురువారం సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజాం, పట్టణ కాంగ్రెస్ అద్యక్షుడు తిరుమల గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు సత్యనారాయణ, జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మహిపల్ రెడ్డి, బొంబాయి రమేష్, అయిండ్ల గణేష్, నేమురి భూమయ్య, ముంజ రాజాం, మంథాని నర్సయ్య, అరెల్లి వెంకటి, సంగని శంకర్, దేవయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు

# కలెక్టర్ ను కలిసిన జిల్లా కోశాధికారి



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: నారాయణపేట జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం నారాయణపేట జిల్లాకు కోశాధికారిగా యమించబడిన హరిప్రసాద్ పదవీ బాధ్యతలు చేపట్టిన నంతరం జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు.




తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 11: అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ రామాయంపేట శాఖ ఆధ్వర్యంలో ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు ర్యాలీతో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వివేకానంద విగ్రహం వద్ద జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి ప్రశాంత్ మాట్లాడుతూ... కేవలం 5 మందితో మొదలై జాతీయవాద భావాలతో విద్యార్థుల సమస్యలపైన నిరంతరం పోరాటం చేస్తూ ఈ రోజు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఆవిర్భవించిన "అఖిల భారతీయ విద్యార్థి పరిషత్" 76వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. జ్ఞానం! శీలం!! ఏకత!!! పరిషత్ ప్రత్యేక..అంటూ క్షణం క్షణం మా కణం కణం. భారతమాతకే సమర్పణం. జనంలోని జ్యోతులం.. జాతికొరకు వెలుగుదాం.. అంటూ దేశంలో విద్యార్థి సమస్యలే కాకుండా, విపత్తులు సంబవించినప్పుడు కూడా ముందుంటూ దేశ పునరనిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్న ఏకైక విద్యార్థి సంస్థ "అఖిల భారతీయ విద్యార్థి పరిషత్. అలాగే విద్యార్థి పరిషత్ ఆవిర్భావం రోజునే జాతీయ విద్యార్థి దినోత్సవం గా జరుపుకుంటాం. పూర్వ, ప్రస్తుత విద్యార్థి పరిషత్ సభ్యులకు జాతీయవాద విద్యార్థి కుటుంబసభ్యులకు 76వ "అఖిల భారతీయ విద్యార్థి పరిషత్" ఆవిర్భావ దినోత్సవం మరియు "జాతీయ విద్యార్థి దినోత్సవ" శుభాకాంక్షలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి ప్రణయ్, సంపత్ కార్యకర్తలు వంశీ, మధు, దీక్షిత్, మహేష్, భాను, సతీష్, దేవదాస్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాడీ బిల్డర్ సోహైల్



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి: రోడ్డు ప్రమాదంలో ప్రముఖ బాడీ బిల్డర్, మిస్టర్ తెలంగాణ విజేత మహ్మద్ సోహైల్ (23) గురువారం ఉదయం ప్రాణాలు కోల్పోయాడు మహ్మద్ సోహైల్ అతని స్నేహితుడు మహ్మద్ ఖదీర్తో కలిసి జూన్ 29వ తేదీన సిద్దిపేట నుంచి మిరిదొడ్డి వైపునకు బైక్పై వెళుతుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్పై వేగంగా వెళ్తుండగా అదుపుతప్పి స్క్రాప్ ఆటో ను ఢీకొట్టాడు. ఈ యాక్సి డెంట్లో తీవ్రంగా గాయప డిన అతను.. హైదరాబాద్ లోని ఓ ప్రయివేటు ఆస్పత్రి లో చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం మరణించాడు. సిద్దిపేట జిల్లాకు చెందిన సోహైల్ అనేక జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి, దక్షిణ భారత స్థాయి బాడీ బిల్డింగ్ ఛాం పియన్షిప్లను గెలుచుకు న్నాడు. మిస్టర్ తెలంగాణ ఛాంపియన్షిప్ లోనూ విజేతగా నిలిచాడు. బాడీ బిల్డింగ్లో గొప్ప భవిష్యత్తు ఉన్న సోహైల్.. ఇంత చిన్నవయసులోనే మరణించడం పట్ల అతని కుటుంబసభ్యులు, స్నేహితులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు

# విద్యార్థులకు రక్షణ చట్టాలపై అవగాహన షి టీమ్ ఇన్చార్జి SI సునీత






తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: చదువుకునే వయసులో విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని నారాయణపేట షీ టీం బృందం సునీత తెలిపారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని నారాయణ హైస్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... షీ టీం నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీం వల్ల ఎలా రక్షణ పొందవచ్చు, అనే అంశాల గురించి క్లుప్తంగా విద్యార్థులకు వివరించారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో ఆక్ట్, యన్ టీ ఉమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మరాదని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని మహిళల భద్రత ముఖ్య బాధ్యతగా తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు. చదువుకునే వయసులో చెడు అలవాటులకు బానిసకారాదని సూచించారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి పెట్టి బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వాటినుండి అప్రమత్తంగా ప్రమాదంగా ఉండాలన్నారు. చదువుకోవడం వల్ల భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని పిల్లలు ఇంట్లో చదువుకోవడానికి తల్లిదండ్రులు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులు అత్యవసర సమయంలో నారాయణపేట జిల్లా షి టీం సెల్ నెంబర్ 8712670398 కి సమాచారము ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం పోలీసులు బాలరాజు, సమీనా, చెన్నప్ప, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్కే జూనియర్ కళాశాలలో డ్రగ్స్ వాడకం, పర్యవసానాలు, నివారణ






తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 11: కామారెడ్డి పట్టణంలో గల వీఆర్కే జూనియర్ కళాశాలలో డ్రగ్స్ వాడకం, పర్యవసానాలు, నివారణ చర్యలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియచేయడానికి తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో నుండి డిఎస్పి సోమనాథం రావడం జరిగింది.. ఈ అవగాహన కార్యక్రమంలో డిఎస్పి కామారెడ్డి నాగేశ్వరావు కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి దేవనపల్లి ఎస్సై రాజు మరియు కళాశాల డైరెక్టర్ జయపాల్ రెడ్డి ప్రిన్సిపాల్ కళాశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది..

# ఇలా చేస్తే.. మీ ఆధార్ డేటా సేఫ్.!

ప్రస్తుత రోజుల్లో ఆధార్ కార్డు లేకుండా ఏ పని జరగదు. పొరపాటున మీ కార్డు మిస్ అయినప్పుడు స్కామర్ల నుంచి మీ డేటాను సేఫ్గా ఉంచుకోవాలంటే ఇలా చేయండి.

మొదట **UIDAI** వెబ్ సైట్ **https://uidai.gov.in/** వెళ్లి భాషను సెలెక్ట్ చేయాలి.

**UIDAI** హోం పేజీలో.. యాక్సెస్ ఆధార్ సేవలపై క్లిక్ చేయాలి.

**Lock/Unlock Biometrics** ఆప్షన్ ను బటన్ క్లిక్ చేయాలి.

తర్వాత పేజీలో **Lock your Aadhaar card** ఆప్షన్ ఉంటుంది, దానిని క్లిక్ చేసి మీ ఆధార్ కార్డును లాక్ చేసుకోవచ్చు.



# జర్నలిస్ట్ శ్రీ చరణ్ పై దాడి చేసిన సీఐని సస్పెండ్ చేయాలి

**– ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్**



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,11 : ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థుల నిరసన కార్యక్రమం కవరేజ్ కి వెళ్ళిన జీ తెలుగు న్యూస్ రిపోర్టర్ శ్రీచరణ్ పై దాడి చేసిన స్థానిక సీఐ రాజేందర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. గురువారం కోరుట్ల కోరుట్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు గురువారం కోరుట్ల ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేసే జర్నలిస్టులపై పోలీసులు దాడి చేయడం అమానుషమని, నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న మీడియా ప్రతినిధులపై పోలీసులు దాడిని తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టు శ్రీచరణ్ పై దాడి చేసిన సీఐని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్, ప్రెస్ క్లబ్ సభ్యులు నటరాజ్, రాజ్ కుమార్, వసిద్, బలిజ సంతోష్, మగ్గి సంతోష్, సాయికృష్ణ, రాచర్ల సుమన్, రాజు, విజయ్ పాటిల్, సాజిద్, భోగ నవీన్, నంద్యాదపు శ్రీనివాస్, అలీ, సతీష్, రాకేష్ పాల్గొన్నారు.

# రోల్లవాగు ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయండి

**– నీటిపారుదల ఈ.ఎస్.ఈని కోరిన ఎమ్మెల్యే డా.సంజయ్**



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,11 : ఎన్నో గ్రామాలకు సాగు, తాగు నీటిని అందించే రోళ్ల వాగు ప్రాజెక్టును సత్వరమే పూర్తిచేసి రైతుల ప్రయోజనాలను కాపాడాలని జగిత్యాల కాంగ్రెస్ ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కోరారు. గురువారం హైద్రాబాద్ లోని జలసౌధలో నీటిపారుదల శాఖ ఈ.ఎస్.ఈ అనిల్ తోపాటు మెయింటనెన్స్ నాగేందర్ ను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కలిశారు. ఈ సందర్భంగా సారంగాపూర్ లో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని వివిధ కారణాలతో ప్రాజెక్టు పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి రాలేక పోయిందన్నారు. రోల్లవాగు ప్రాజెక్టు ను త్వరితగతిన పూర్తిచేయాలని ఎమ్మెల్యే సంజయ్ కోరారు. అలాగే జగిత్యాల అర్బన్ మండలంలోని మోతె చెరువు మత్తడిని శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని, గుల్లపేట చెక్ డ్యామ్ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు మేలుచేయాలని జగిత్యాల కాంగ్రెస్ ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అధికారులను కోరారు.

# మానవత్వాన్ని చాటిన సిద్దిపేట ట్రాఫిక్ పోలీసులు




తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి: పొన్నాల గ్రామానికి చెందిన నర్సింలు వయస్సు 45 సంవత్సరాలు, ఫిట్స్ వచ్చి కొత్త బస్టాండ్ సమీపంలో రోడ్డుపై పడిపోగా రక్త గాయాలైనాయి అక్కడే విధులు నిర్వహిస్తున్న సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, మరియు సిబ్బంది గమనించి వెంటనే ఆటోలో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లి చికిత్స చేయించి అతని వద్ద ఉన్న మొబైల్ ఫోన్ తో వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి వారు వచ్చిన తర్వాత అతనిని వారికి అప్పగించి మానవత్వాన్ని చాటిన సిద్దిపేట ట్రాఫిక్ పోలీసులు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సరియైన సమయంలో ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించినందుకు ట్రాఫిక్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మెదక్ నూతన ఎస్పీగా ఉదయ్ కుమార్ రెడ్డి.

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూలై 11:మెదక్ నూతన ఎస్పీగా ఉదయ్ కుమార్ రెడ్డిని నియమిస్తూ సిఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం ఆయన వేస్ట్ జోన్ హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా ఉన్నారు. మెదక్ ప్రస్తుత ఎస్పి బాలస్వామి హైదరాబాద్ ఈస్ట్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా నియమితులయ్యారు. ఈ మేరకు సిఎస్ ఉత్తర జారి అయ్యాయి.

# కుచన్ పల్లి ఉన్నత పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలు సుకన్యను వెంటనే తిరిగి కూచంపల్లికి బదిలీ చేయాలి

**– కూచంపల్లి విద్యార్థుల తల్లిదండ్రులు**

**– ఉన్నతాధికారులను కోరారు**

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూలై 11: మెదక్ జిల్లా పాలానాధికారికి నమస్కరించి కూచన్ పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థుల పోషకులు విన్నపించుకోవడం. ఉన్నత పాఠశాల కూచన్ పల్లి లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న సుకన్య మేడంను తిరిగి తిరిగి మా పాఠశాలకు పంపడం గురించి తల్లిదండ్రుల ఆవేదన.జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఉపాధ్యా యురాలు రాలిని తిరిగి మా పాఠశాలకు పంపడం గురించి, గత సెప్టెంబర్ మాసంలో జరిగిన ఉపాధ్యాయుల బదిలీలో భాగంగా పెద్ద శంకరంపేటలో పనిచేస్తున్న సుకన్య టీచర్ భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయురాలు మెదక్ జిల్లా హవేల్లి ఘనపూర్ మండల పరిధిలో కూచన్ పల్లి ఉన్నత పాఠశాలలో ఎన్నుకోవడం జరిగింది.కానీ మేడం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా మొదటి రెండు రోజులు మాత్రమే పాఠశాలకు తూ తూ మంత్రముగా హాజరై తిరిగి నేను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్నాను.కాబట్టి అక్కడికి వెళ్తాను. అని ప్రధానోపాధ్యాయులుకి చెప్పి వెళ్లిపోవడం జరిగింది. (పాఠశాల ప్రధానోపాధ్యాయులు రిలివు చేయకుండానే) ా పాఠశాలలో సుమారుగా 500 మంది విద్యార్థులకు గాను ఇద్దరు సైన్సు ఉపాధ్యాయులు అలాట్మెంట్ కాగా ఒక ఉపాధ్యాయురాలు విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా విద్యాశాఖ కార్యాలయం పని చేస్తున్నారు. ఇది ఎంతవరకు న్యాయం. పాఠశాల తెరిచి ఇప్పటివరకు 30రోజులు అయింది .ఇప్పటికీ భౌతిక రసాయన శాస్త్రంలో ఒక పాఠం కూడా కాలేదు. రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి వార్షిక పరీక్షల్లో అత్యధికంగా అను ఉత్తీర్ణులు అయిన సబ్జెక్టు భౌతిక రసాయన శాస్త్రం. అదేవిధంగా మా పాఠశాలలో గత సంవత్సరం (2023–24.) లో నలుగురు విద్యార్థులు ఫెయిల్.అయ్యారు.ఆ నలుగురు విద్యార్థులు సైన్స్ సబ్జెక్టులోనే ఫెయిల్ అయ్యారు .అయినప్పటికీ సైన్స్ మేడం డీ ఈ వో కార్యాలయంలో పనిచేయడం ఎంత వరకు సమంజసం. పాఠశాలకు రాను అని చెప్పడం విద్యార్థుల తల్లిదండ్రులకు భాద కలిగిస్తుంది. ఏదేమైనా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయురాలు తిరిగి మా పాఠశాలకు విధులకు హాజరయ్యే విధంగా చూసి పిల్లల చదువు సక్రమంగా జరిగే విధముగా మెదక్ చూడాలని జిల్లా పాలానాధి కారి గారికి వేడుకుంటున్నాం. అదేవిధంగా గత సంవత్సరం మా పాఠశాలకు జూనియర్ అసిస్టెంట్ గా అలాట్మెంట్ కాబడిన ఉద్యోగి నీ కూడా డిప్యూటేషన్ పై మెదక్ జడ్పీ కార్యాలయం కు పంపడం ఎంతవరకు న్యాయం మా జూనియర్ అసిస్టెంట్ ను కూడా తిరిగి మా పాఠశాలకు పంపించాలని కోరుతున్నాం. ఒకే పాఠశాల నుండి ఇద్దరు ఉద్యోగస్తులను వేరే ఇతర కార్యాలయాలకు డిప్యూటేషన్ పై పంపడం ఎంతవరకు సమంజసం ఈ విషయంలో జిల్లా పాలనాధికారి జిల్లా విద్యాశాఖ అధికారులు కుడా ఆలోచించి మా విషయంలో మరియు మా పిల్లల విషయంలో సానుకూలత వ్యక్తం చేయాలని కోరుకుంటున్నామని పోచంపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులను కోరారు.

# తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల, పాఠశాలల్లో విద్యార్థినిల పరిస్థితి అద్వానంగా మారింది.

**– హాస్టల్ వద్ద కుక్కలు, ఎలుకలు స్వైర విహారం చేస్తున్న పట్టించుకోని అధికారులు.**

**– దీంతో విద్యార్థుల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.**

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 11: మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల,పాఠశాలలో విద్యార్థుల పరిస్థితి అధ్వానంగా మారింది.హాస్టల్ వద్ద కుక్కలు ఎలుకలు స్వైర విహారం చేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హాస్టల్లో నివాసం ఉంటున్న తొమ్మిదవ తరగతి చదువుతున్న 12 మంది విద్యార్థులకు ఎలుకలు కరిచినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.హాస్టల్ చుట్టూ పరిసరాలు కంపు కొడుతుండడంతో దోమలు సైరవిహారం చేస్తున్నాయని, హాస్టల్ పరిసరాల్లో కుక్కలు సంచరిస్తూ తమపై దాడి చేస్తున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పరిసరాలు పరిశుభ్రం చేయడంతో పాటు కుక్కలు ఎలుకలు లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



# నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిస్ సాంగ్వాన్





తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 11: వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, నేషనల్ హైవే, ఆర్డబ్ల్యూఎస్, ఈడబ్ల్యూఐడిసి, టీజీ ఎమ్ ఐడిసి, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులు మరియు డిడబ్ల్యుఓ, డిఇఓ, సీపీఓ లతో సమావేశం నిర్వహించి ఆయా శాఖల ద్వారా చేపట్టిన నూతన నిర్మాణాలు మరియు రిపేర్ల పురోగతిపై శాఖల వారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలతో పాటు ఎస్డిఎఫ్, డిఎంఎఫ్టి, సిడిపి తదితర నిధులతో ఇరిగేషన్, పంచాయతీరాజ్ , ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యూఎస్, టి జి ఇడబ్ల్యు ఐడిసి, టీఎస్ ఐడీసీ, పబ్లిక్ హెల్త్ తదితర శాఖల ద్వారా రోడ్లు, వివిధ శాఖల భవనాల నిర్మాణాలు, కాళేశ్వరం మరియు ఇతర ప్రాజెక్టుల పెండింగ్ పనులు, మెడికల్ కాలేజ్, హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణం, అంగన్వాడి భవనాల అభివృద్ధి, అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి, మిషన్ భగీరథ త్రాగునీరు సరఫరా, నేషనల్ హైవే పెండింగ్ పనులు తదితర అన్ని నిర్మాణ పనులలో అలసత్వం ప్రదర్శించకుండా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ విభాగం ద్వారా చేపట్టిన పనుల పురోగతి నెమ్మదిగా ఉందని ఆ శాఖ అధికారులు పనుల పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలను పరిష్కరించండి

**– సీఎం ను కోరిన పెన్షనర్లు**



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,11 : సుదీర్ఘకాలంగా ప్రభుత్వ ఉద్యోగం చేసి పదవి విరమణ చేసిన పెన్షనర్ల సమస్యల పెండింగులో ఉన్నాయని సత్వరమే పరిష్కరించేలా అదేశాలివ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పంపిన మెమోరాండంలో పెన్షనర్లు కోరారు. గురువారం తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ పిలుపులో భాగంగా జగిత్యాల రిటైర్డ్ ఉద్యోగులు కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి కి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు ఎల్లా గంగరాజం అధ్యక్షతన జరుగగా ఇందులో అన్ని మండలాల యూనిట్ ప్రతినిధులతో పాటు పట్టణ పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎల్లా గంగరాజం మాట్లాడుతూ ఉద్యోగుల హెల్త్ స్కీము ద్వారా మూల వేతనం నుంచి ఒక శాతం మినహాయించి నగదు రహిత సేవలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. కమిటేషన్ పద్దతిలో 15 సంవత్సరాల నుంచి 12 ఏండ్లకు తగ్గించాలని కోరారు. పెన్షనర్లకు బకాయి ఉన్న పెండింగ్ డి.ఏ లను వెంటనే విడుదల చేయాలని కోరారు. 398 వేతనంతో ఉద్యోగంలో చేరిన ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని ఎల్లా గంగరాజం కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కరభూజ రవీందర్, కోశాధికారి మెట్ట మల్లి ఖార్జున్, అసోసియేషన్ అధ్యక్షులు వనమాల సత్యనారాయణ, గుండేటి గంగాధర్, ఎస్.గంగారాం, కమలాకర్ రెడ్డి, ప్రభాకర్ రావు, విటలయ్య, యూనిట్ 2 వైద్య బాల మురళీకృష్ణ, కంటే అంజయ్య, గుండేటి రవీందర్, చిన్న రాజయ్య, వేల్పుల ప్రతాప్, కమలాకర్ రావు తోపాటు కోరుట్ల, మెట్ పెల్లి, రాయికల్, ధర్మపురి, కోడిమ్యాల, మల్యాలల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికే డీఎస్సీ వాయిదా ఆందోళనలు.

**– కాంగ్రెస్ మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్**

తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జులై 11: డీఎస్సీ పరీక్ష వాయిదా ముసుగులో ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయడానికే కృత్రిమ ఉద్యమాన్ని బిఆర్ఎస్ పార్టీ సృష్టించిందని మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ విమర్శించారు.గురువారం చిగురుమామిడి మండల కేంద్రంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.

వారు మాట్లాడుతూ డీఎస్సీ వాయిదా ఆందోళనల వెనుక కొన్ని కోచింగ్ సెంటర్ల మాఫియా హస్తముందన్నారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో నోటిఫికేషన్లు వెయ్యక నిరుద్యోగ జీవితాలను చిన్నాభిన్నం చేసిందన్నారు.ప్రభుత్వం ఏర్పడగానే పరీక్షలకు నోటిఫికేషన్లతో పాటు 30 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు.తమ ఉనికిని కాపాడుకోవడానికి నిరుద్యోగులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని బిఆర్ఎస్ చూస్తుందన్నారు.డీఎస్సీ ద్వారా ఉద్యోగాల భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. నిరుద్యోగుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు.

# ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో కిసాన్ నగర్ లో వన మహోత్సవం



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 11 : నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలంలోని కిసాన్ నగర్ గ్రామంలో బాల్కొండ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గురువారం వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, ప్రభుత్వ ఆదేశాల మేరకు, 75వ,వన మహోత్సవంలో భాగంగా గీత కార్మిక వృత్తి పరిరక్షణ కోసం, గీత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కు చెందిన వరద కాలువ గట్టుపై 500 ఈత వనాల చెట్లను నాటినట్లు బాల్కొండ ఎక్సైజ్ సీ.ఐ. స్టీవెన్సన్ తెలిపారు. నాటిన ఈత వనాలను గీత కార్మికుల సహకారంతో, ఉపాధి హామీ కూలీల సహకారంతో, తమ ఎక్సైజ్ శాఖ అధికారులు సైతం నాటిన ఈతవనాలను పెంచి పెరిగేలా పరిరక్షిస్తామని ఎక్సైజ్ సీ.ఐ. తెలిపారు. బాల్కొండ తాసిల్దార్ శ్రీధర్, ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, ఎక్సైజ్ ఎస్సై గంగాధర్, ఈజీఎస్ ఏపీవో ఇందిరా, సచివాలయ కార్యదర్శి శ్రీధర్, గీత కార్మిక సంఘం అధ్యక్షుడు అమర్నాథ్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,11 : కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను కోరుట్ల పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ దుర్గా దేవాలయం (కాలేజ్ గ్రౌండ్) వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ పెండెం గణేష్ మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ నిండు నూరేళ్లు ఆయురాగ్యాలతో జీవించాలని, అమ్మ వారి ఆశీర్వాదం ఎల్లవేళలా ఆయనకు ఉండాలని శ్రీ దుర్గా అమ్మవారిని కోరుకున్నామని తెలిపారు. ఒక సామాన్యకార్యకర్త నుండి ఎంపీగా, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఎదిగిన వ్యక్తి బండి సంజయ్ కుమార్ అని కొనియాడారు. ప్రజల కష్టాలను తెలుసుకోవడనికి నిరంతరం శ్రమిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వారి బాటలో నడుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు కలలా సాయిచందు, బీజేపీ సీనియర్ నాయకులు పోతుగంటి శ్రీనివాస్, గిన్నెల అశోక్, కసుల గంగాధర్, గుండేటి సంజీవ్, చెట్లపెల్లి సాగర్, గందె నవీన్, మరిపెల్లి నవీన్, దమ్మ సంతోష్, గుండేటి సాయికుమార్, రుద్ర విగ్నేష్, గుండేటి శివ, చిట్యాల రవికుమార్, కంఠం ఉదయ్, యతిరాజం మహేష్, రుద్ర ప్రశాంత్, కంఠం శ్రీనివాస్, చిలువేరి భరత్, ఎగ్యరపు అభిషేక్, గుండేటి వంశీ, చిట్యాల రాజేందర్, బండి రంజిత్, మాసం వినయ్, జలగం కార్తీక్, మిట్టపెల్లి మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో జర్నలిస్టులపై నిర్బంధాలు

**– రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు**




దుబ్బాక:జూలై11,(తెలంగాణ కెరటం): గత బీఆర్ఎస్ భిన్నంగా పరిపాలన ఉంటుందని కాంగ్రెస్ పాలనలో నిర్బంధాలు, అణిచివేతలు ఉండేవంటూ ప్రజాపాలన కొనసాగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు ప్రకటించారని ప్రస్తుతం మాత్రం నిరసన తెలిపే నిరుద్యోగుల వార్తలు కవరేజ్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టుల పై పోలీసుల నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు విధి నిర్వహణలో భాగంగా వార్తలు కవర్ చేయడానికి వెళ్తే పోలీసులు చాలా దురుసుగా ప్రవర్తిస్తూ అరెస్టు చేస్తూ నిర్బంధించడం సరైనది కాదన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియాపై ఇలాంటి ఆంక్షలు విధించడం రాష్ట్ర ప్రభుత్వానికి అవమానకరమన్నారు.ఉస్మానియా యూనివర్సిటీలో జీన్యూస్ రిపోర్టర్,కెమెరామెన్ లను అక్రమంగా అరెస్టు చేయడం దారుణమన్నారు.విధి నిర్వహణలో భాగంగా జర్నలిస్టులు వార్తల కవరేజీకి వెళ్లడం నేరమా.?డీఎస్సీ సమస్యపై నిరుద్యోగుల నిరసన చూపిస్తే పాపమా.? అని ప్రశ్నించారు. రెండు రోజుల క్రితం బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద మహిళ జర్నలిస్టులతో దురుసు ప్రవర్తన, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జీన్యూస్ రిపోర్టర్ గల్లాపట్టి అక్రమ అరెస్టు ఈ చర్యలు ఉస్మానియా యూనివర్సిటీలో ఉద్యమం నాటి దృశ్యాలు గుర్తు చేస్తున్నాయన్నారు.మళ్లీ పోలీసుల బూట్ల చప్పుళ్లు, ముళ్లకంచెలు అడగడుగునా దర్శనమిస్తున్నాయన్నారు. జర్నలిస్టులపట్ల పోలీసుల వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోలు ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి నర్సింలు, జర్నలిస్టులు గణేష్, కనక స్వామి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పూజ వ్యవహారంపై విచారణ కమిటీ

అధికారాలను దుర్వినియోగం చేసిన ట్రైనీ %×ూూ% పూజా ఖేద్కర్ వ్యవహారంపై కేంద్రం చర్యలు చేపట్టింది. ఇంటర్వ్యూ సమయంలో ఆమె సమర్పించిన ధ్రువపత్రాలను పరిశీలించేందుకు ఏకసభ్య కమిటీని కేంద్రం ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 2 వారాల్లో తన నివేదికను సమర్పించనుంది. మరోవైపు వివాదం నేపథ్యంలో పుణేలోని పూజ ఇంటికెళ్లిన మీడియాపై ఆమె తల్లి చిందులు తొక్కారు. కెమెరామెన్లపై అరుస్తూ తోసేసిన వీడియోలు నెట్టింట వైరల్ మారాయి.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మోటివేషన్ తరగతులు



తెలంగాణ కెరటం, 11 జులై, తాడ్వాయి,ఎల్లారెడ్డి ప్రతినిధి: అంబీర్ శ్రీహరి రావు ఇందిరా బాయ్, జ్ఞాపకార్థంగా కుమారుడు అంబీర్ నరేందర్ రావు చిట్యాల జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్లో విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ నిర్వహించడం జరిగింది. మోటివేటర్ శివకుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చదువు సంస్కారం ఉన్నత శిఖర్థాలకు ఎలా ఎదగాలి అనే విషయంపై అవగాహన కల్పించారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు మరియు నోట్ బుక్స్ టెన్స్ పంపిణీ చేయడం జరిగింది . ఉపాధ్యాయులకు శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విలువైన వస్తువులు,రిజిస్టర్లు ఎత్తుకెళ్లిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- నీలకంఠ సమాజం రక్షణ కమిటీ సెక్రటరీ అక్కల రాజేశ్వర్
- నీలకంఠ సమాజం రక్షణ కమిటీ సభ్యులు





దుబ్బాక:జూలై11,(తెలంగాణ కెరటం): నీలకంఠ సమాజానికి చెందిన విలువైన వస్తువులు,రిజిస్టర్ బుక్కులను ఎత్తుకెళ్లిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దుబ్బాక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని దుబ్బాక నీలకంఠ రక్షణ సమితి సెక్రటరీ అక్కల రాజేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,దుబ్బాక నీలకంఠ సమాజానికి ప్రస్తుతం అధ్యక్షులుగా ఎవరూ కొనసాగడం లేదన్నారు. దుబ్బాక నీలకంఠ సమాజానికి చెందిన కొందరు వ్యక్తులు అకారణంగా నీలకంఠ ఫంక్షన్ హాల్ నుండి విలువైన వస్తువులు,రిజిస్టర్ బుక్కులను ఎత్తుకెళ్లడమే కాకుండా ఫంక్షన్ హాల్ కు తాళాలు వేశారన్నారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఐ గంగరాజు ని కోరడం జరిగిందన్నారు. నీలకంఠ రక్షణ సమితి సభ్యులు బోడ శ్రీహరి,అజ్జ బాలరాజు,అంబిక రాజు,తుమ్మ దుబ్బరాజం,ఆలేటి చంద్రమౌళి,తుమ్మ భానుచందర్,కాల్వ సత్యం,కడవేర్గు గణేష్,పలువురు ఉన్నారు.

## మత్స్యశాఖ సమాఖ్య చైర్మన్ కమీషనర్ లాకు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకనబోయిన రమణ ముదిరాజ్






తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో: హైదరాబాదులోని మత్స్యశాక కార్యాలయంలో మత్స్య సహకార సమాఖ్య చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన మెట్టు సాయిని మరియు కమిషనర్ ప్రియలకు సన్మానం చేసి అభినందించిన తెలంగాణ రాష్ట్రముదిరాజ్ మత్స్యకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకనబోయిన రమణ ముదిరాజ్
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవీ బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ ని మరియు మెట్టు సాయిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని ఈ సందర్భంగా రాష్ట్రంలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలు కొంతమంది మత్స్యశాఖ అధికారులు పెడుతున్న ఇబ్బందులు అధికార దుర్వినియోగం ఇతరత్రా వారి దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు ఇట్టి సమస్యల విషయంలో పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినందున వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు

## మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తి

- అతని వింత చేష్టలకు విసుగొచ్చిన గ్రామస్తులు



తెలంగాణ కెరటం కౌడిపల్లి ప్రతినిధి జులై 11: మెదక్ జిల్లా కౌడిపల్లి గ్రామానికి చెందిన కొత్త హరీష్, అనే వ్యక్తి గత కొంతకాలంగా మానసిక స్థితి కోల్పోయి గ్రామానికి సంబంధించిన కొంతమంది, గ్రామస్తుల పేర్లు ఫోటోలు వాట్సాప్ స్టేటస్ గా పెడుతూ, ఫోర్త్ ఎస్టేట్ అని. రియల్ ఎస్టేట్.అని, అండర్ కవర్ క్రిమినల్. అని, మర్డరర్ అని పెట్టుకుంటూ, వాళ్లను కించపరుస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడు, ఇలా గ్రామస్తులనే కాకుండా పోలీస్ డిపార్ట్మెంట్ ని సైతం గత కొద్ది కాలంగా అప్పుడప్పుడు కౌడిపల్లి లో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్తూ యస్ ఐ మీద సి ఐ మీద,డి యస్ పి మీద,యస్ పి మీద, ఐఏఎస్ ఆఫీసర్ల మీద కంప్లైంట్ చేస్తా వారిని సస్పెండ్ చేయిస్తానంటూ, పోలీసు వారిని కూడా ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. అతనిపై వైద్య సిబ్బంది అధికారులు చొరవ తీసుకొని మానసిక వైద్యాధికారులు,తగిన వైద్యం అందించి మెరుగుపరచగలరని గ్రామస్తులు కోరుతున్నారు.

## సెలవు పెట్టిన 17 మంది వైద్యులపై వేటు



కనీస సమాచారం కూడా ఇవ్వకుండా దీర్ఘకాలంగా సెలవు పెట్టిన 17 మంది వైద్యులకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం బిగ్ షాకిచ్చింది. వారిని డిస్మిస్ చేయాలని డిప్యూటీ సీఎం బ్రజేష్ పాఠక్ గురువారం నిర్ణయించారు.

ఈ మేరకు ఆదేశాలు జారీ చేయాలని వైద్యారోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి సూచించినట్లు ఆయన తెలిపారు. విధుల్లో ఎటువంటి ఆలసత్వాన్ని, క్రమశిక్షణరాహిత్యాన్ని మాత్రం ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

# గిరిజన విద్యాసంస్థల్లో కనీస వసతులను కల్పించాలి

- గిరిజన విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఆ శాఖ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డికి సిపిఎం వినతి.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ,(జులై 11): గిరిజన విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గురువారం గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డికి కలిసి మెమరాండం సమర్పించారు. గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డిని కలిసినవారిలో రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మ నాయక్, ఆర్ శ్రీరాం నాయక్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు అశోక్, కార్యదర్శి శంకర్ నాయక్ గిరిజన విద్యా సంస్థల్లో కనీస వసతులను మెరుగుపరచాలని కనీస సదుపాయాలు లేని గిరిజన గురుకుల, ఆశ్రమ, కాలేజీ హాస్టల్స్ లో తక్షణం పరిష్కరించాలని. గురుకులాల్లో ప్రవేశపరీక్ష రాసినా సీట్లు రాని వారికి, పరీక్ష రాయకుండా దరఖాస్తు చేసుకున్న వారందరికీ త్వరితగతిన సీట్లు కేటాయించాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం ధర్మనాయక్ ఆర్ శ్రీ రామ్ నాయక్ జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్ లు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రారంభమయి నెలరోజులు గడుస్తున్నా గిరిజన గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్, కాలేజీ హాస్టల్స్ లో కనీస సదుపాయాలు లేక గిరిజన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో హాస్టల్లో ఆశ్రమ పాఠశాలలు అచ్చంపేట ప్రాంతంలో సందర్శించి గిరిజన విద్యాసంస్థల్లో పర్యటనలు చేస్తూ గిరిజన విద్యార్థులను అడిగి సమస్యలను తెలుసుకున్నది. ఈ పర్యటనల్లో అనేక సమస్యలు మా సంఘం దృష్టికి వచ్చాయి. క్రింది నుండి పై స్థాయి అధికారుల వరకు నిర్లక్ష్యం స్పష్టంగా కనపడిందని అన్నారు. మెనూను సక్రమంగా అమలు చేయకుండా నాసిరకంగా భోజనాలు పెడుతున్నారను. కొన్ని చోట్ల నీళ్ళచారు. ఉడికీ ఉడకని అన్నం పెడుతున్నారని. మరికొన్ని చోట్ల అన్నంలో పురుగులు కూడా కనబడ్డాయి. జిసిసి నుండి సరఫరా చేస్తున్న మొత్తం సరుకులు ముక్కిపోయి పురుగులుపట్టి వాసనవస్తున్నాయి. వాటినే వాడుతూ విద్యార్థుల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కువ ఆశ్రమ పాఠశాలల్లో పర్మినెంట్ ఉపాధ్యాయులు లేక బోధన సక్రమంగా జరగడంలేదు. ఖాళీలను తక్షణం భర్తీ చేయాలని. అన్ని పాఠశాలల్లో ఆర్ఆర్ వాటర్ ప్లాంట్లు నిర్మించాలి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు మరుగుదొడ్లు లేవు. ఉన్న మరుగుదొడ్లకు తలుపులు లేవు. క్లీనింగ్ సక్రమంగా లేక కంపుకొడుతున్నాయని. భోజన శాలలు లేక తరగతి గదుల్లోనే భోజనాలు చేస్తున్నారని,కొన్ని పాఠశాలలకు కాంపౌండ్ వాల్ లేక పందులు వస్తున్నాయని విద్యార్థులు వాపోయారు. ప్రహరీ గోడ నిర్మించి సోలార్ విద్యుత్ లైన్ వేయాలని. పాఠశాలల్లో దోమలు నివారణ చర్యలు తీసుకోక పోవడం వలన వైరల్ ఫీవర్, డెంగ్యూ, మలేరియా వచ్చే ప్రమాదం ఉన్నదను. గత 15 సం.రాలుగా పనిచేస్తున్న సిఆర్టీలు, డైలీవేజ్ వర్కర్లను పర్మినెంట్ చేయడం లేదని, వేతనాలను కూడా పెంచడంలేదని మా దృష్టికి వచ్చింది. వారి సమస్యలను తక్షణం పరిష్కరించాలని,.జిల్లాల్లో మననూరు ప్రాంతాలలో కోతుల బెడద తీవ్రంగా ఉన్నదను. పాఠశాలల్లో ఆడుకోవడానికి ఆటస్థలాలు లేని వాటిలో ఏర్పాటు చేయాలని. ఆశ్రమ పాఠశాలల్లో కంప్యూటర్లు ఇచ్చారు. కానీ శిక్షణ ఇచ్చే ఉపాధ్యాయులు లేరు. నియమించాలని. ప్రభుత్వం ఇస్తున్న మెనూ చార్జీలను ప్రస్తుత ధరలకు అనుగుణంగా పెంచాలని.

గురుకుల, ఆశ్రమ కాలేజీ హాస్టల్స్ పర్యవేక్షణ ఉండకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర వ్యాపితంగా క్యాంపెయిన్గా అధికారుల పర్యటనలు చేయాలని కోరినట్లు తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభమయిందని. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉన్న గురుకుల, ఆశ్రమ కాలేజీ హాస్టల్స్ ప్రవేశ పరీక్షలో సీట్లు పొందిన విద్యార్థులు చేరారు. పరీక్ష రాసినా సీట్లు రానివారు, పరీక్ష రాయకుండా సీట్లకొరకు దరఖాస్తు చేసుకున్నారు. ప్రతియేటా 22 వేలకు పైగా గిరిజన విద్యాసంస్థల్లో సీట్లు కావాలని దరఖాస్తు చేసుకుంటున్నారు. కాని 12 వేలకు మించి సీట్లు ఇవ్వడంలేదని. సుమారు 10 వేల మందికి పైగా గిరిజన విద్యార్థులు గత్యంతరం లేక ప్రైవేట్ విద్యాసంస్థలను ఆశ్రయిస్తున్నారు. డొనేషన్లు, ఫీజులు కట్టుకోలేక మధ్యలోనే చదువును మానేస్తున్న విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని. గిరిజన సంక్షేమ శాఖ నిధులతో ప్రైవేట్ కార్పోరేట్ పాఠశాలల్లో చదివిస్తున్న బెస్ట్ అవైలబుల్ పథకం (బిఎఎస్) ప్రారంభంలో ఇచ్చిన 6000 సీట్లు మాత్రమే ఉన్నాయి. ఈ పథకంలో సీట్లు కావాలని ప్రతి సంవత్సరం 12 నుండి 14 వేలకు పైగా దరఖాస్తులు వస్తున్నాయి. 6 వేల సీట్లలో కేవలం ఖాళీ అయిన వాటినే భర్తీ చేయగా ఏడాదికి ఒక్కో జిల్లాకు సగటున 20 నుండి 30 సీట్లకు మించడం లేదు. సీట్ల సంఖ్యను మరో 2000 పెంచాలని 2020లో గిరిజన సంఘం మెమోరాండం ఇచ్చిన ఫలితంగా గిరిజన శాఖ అనుమతి కోసం ఆర్థిక శాఖకు ఫైల్ పంపింది. అప్పటి నుండి ఇప్పటివరకు గిరిజన శాఖ ఉన్నత అధికారులు ఆర్థికశాఖపై వత్తిడి ఒత్తిడి తీసుకొచ్చి అనుమతి సాల్చడంలో గిరిజన సంక్షేమ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు.

## జర్నలిస్టులపై దాడి చేసిన పోలీసులను తక్షణమే సస్పెండ్ చేయాలి.

- కాట్యాడ బాపూరావు..
- తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి..



తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో: :ఉస్మానియా యూనివర్సిటీలో నిరుద్యోగులు చేస్తున్న ఆందోళనను కవరేజ్, చేసేందుకు వెళ్లిన శ్రీ చరణ్ జి టీవీ ప్రతినిధి మరియు కెమెరామెన్ సాగర్లపై పోలీసులు దాడి చేసి కొట్టడాన్ని ఖండిస్తున్నామని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాపూరావు ఒక ప్రకటనలో తెలిపారు. జర్నలిస్ట్ ల పై దాడి చేసిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. ఇలాంటిది పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని, జర్నలిస్టులకు అక్కడక్కడ బెదిరింపులకు గురి చేస్తున్నటువంటి నాయకులపై గాని అధికారులపై గాని చర్యలు తీసుకోని న్యాయం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండే జర్నలిస్టులపై దాడి చేయడం గాని బెదిరింపులు గురి చేయడమే గాని మళ్ళీ జరగకుండా చూడాలని ముఖ్యమంత్రి దృష్టి పెట్టి జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరారు.

## మైనర్ బాలికను కిడ్నాప్ రేప్ చేసిన వ్యక్తి రిమాండ్ కు తరలింపు

తెలంగాణ కెరటం మద్దూరు ప్రతినిధి జులై(11). మద్దూరు మండల పరిధిలోని ఒక గ్రామానికి చెందిన మైనర్ అమ్మాయిని కిడ్నాప్ చేసి రేప్ కు గురైనట్లు చేర్యాల సిఐ ఎల్ శ్రీను ఒక ప్రకటనలో విలేఖరుల తెలియజేశారు వారు తెలిపిన వివరాలు వరంగల్ జిల్లాలోని గీసుకొండ మండలం రెడ్డిపాలెం గ్రామానికి చెందిన కొండే పోగు మదన్ బాబు వయస్సు(23)తండ్రి మరియదాసు అను వ్యక్తి ని అరెస్టు చేసి ఈ రోజు రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు

## ఎల్ఓసీ అందజేసిన ఆవుల రాజిరెడ్డి



తెలంగాణ కెరటం నర్సాపూర్ ఇంచార్జ్ జూలై 11: మెదక్ జిల్లా నర్సాపూర్ ఆవుల రాజిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో శివ్వంపేట మండలం శభాష్ పల్లి గ్రామానికి చెందిన సునీత గారు అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు,వారి చికిత్స కోసం రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్ఓసీ నీ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అందజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల కోసం ముమ్మరంగా కొనసాగుతున్న గాలింపు

జమ్మూకశ్మీర్ లోనో ఉగ్రవాదుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. కఠువా, ఉధంపూర్, దోడా జిల్లాల్లోని అటవీ ప్రాంతాల్లో సెర్చ్ ఆపరేషన్ జరుగుతోంది.

ఈ నేపథ్యంలో భారీ స్థాయిలో భద్రతా బలగాలు మోహరించాయి. అధికారులు స్నిఫర్ డాగ్‌లను రంగంలోకి దించారు. కథువా ఘటనలో 60 మంది ఉగ్రవాదులకు సహాయం చేసినట్లు అనుమానిస్తున్నారు.

## ఇంజనీర్ డే,మీర్ అహ్మాద్ అలీ నవాబ్ జింగ్ బహదూర్ జయంతి వేడుకలు



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జూలై 11 : నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రం లో జాతీయ రహదారి ప్రక్కనే గల, రైల్వే స్టేషన్ కు వెళ్లే రహదారి పక్కనే మహాత్మ జ్యోతిరావు విగ్రహం ముందు తెలంగాణ ఇంజనీర్ డే మీర్ అహ్మద్ అలీనవాబ్ జింగ్ బహధుర్ 147వ, జయంతి వేడుకలను మోర్తాడ్ మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మీర్ హమ్మద్ అలీ నవాబ్ జిమ్ బహదూర్ చిత్రపటానికి జ్యోతిని వెలిగించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముహూర్తాలు మండల టి .యు .ఎఫ్. మండల ప్రధాన కార్యదర్శి దుమాల బాబురావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నీటి పారుదల పితామహుడుగా పేరు పొందారని అంతేకాకుండా తెలంగాణలో రైతాంగానికి సాగు నీటి కోసం, ప్రజలకు తాగునీటి కోసం ప్రాజెక్టులను ఏర్పాటు చేసిన ఘనత ఆయనదేనని వారు కొనియాడారు. తాగునీటి కోసం, సాగునీటి కోసం ప్రాజెక్టులు నిర్మించి, భూగర్భ జలాలు పెంపకం కోసం, అధిక వర్షాలు కురిస్తే వరదల బారిన రైతులు పండించే పంటలు గురికాకుండ, వరద ముప్పులను సైతం తప్పించే విధంగా ఎన్నో రైతన్న కోసం, ప్రజల తాగు నీటి కోసం, భూగర్భ జలాల పెంపుదల కోసం కృషిచేసిన జింగ్ సేవలు మర్చిపోలేనివి అని, ప్రాజెక్టుల నిర్మాణ ప్రదాత, పితామహుడు అని మోర్తాడు మండల టి .యు .ఎఫ్ .ప్రదాన కార్యదర్శి దుమాల బాబురావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టియుఎఫ్ సలహాదారులు ఎం. రాజారాం, దూమాల బాబురావు జాంబవ, సదానంద్, జి, గంగాధర్, లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ, ముఖ్య సలహాదారులను కలిసిన బీబీపేట కాంగ్రెస్ నాయకులు





తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 11: జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ మరియు ప్రభుత్వం సలహాదారు షబ్బీర్ అలీలను గురువారం బీబీపేట కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ ఆలీ ని మరియు ఎంపీ సురేష్ చిట్కాలు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం బీబీపేట మండలంలో పలు అభివృద్ధి పనుల గురించి చర్చించారు. బిబిపేట మండలాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిబిపేట్ మండల అధ్యక్షుడు సుతారి రమేష్, గ్రామ అధ్యక్షుడు రాకేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి కిషన్‌రెడ్డి ఏం చేశారో చెప్పాలి: పొన్నం




కేంద్రమంత్రిగా ఉండి అభివృద్ధికి కిషన్‌రెడ్డి ఏం చేశారో చెప్పాలని మంత్రి పొన్న ప్రభాకర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌ను నిర్లక్ష్యం చేసినట్లుగా, అభివృద్ధి కుంటుపడినట్లుగా కిషన్‌రెడ్డి మాట్లాడటం ఆశ్చర్యంగా ఉందని అన్నారు. కేంద్రం హైదరాబాద్‌ను స్మార్ట్ సిటీ చేయలేదని, అమృత్ పథకం నుంచి ఒక్క రూపాయి ఇవ్వలేదనిఫైర్ అయ్యారు.. ఎన్నికలు దగ్గరపడుతుండటంతోనే రాజకీయ లబ్ధి కోసం హైదరాబాద్‌ను విమర్శిస్తున్నారని ఆక్షేపించారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net